సూర్య
నీతి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 27 నవంబర్ 2023 : పేజీలు 13

## చిత్రకళ ప్రదర్శనను ప్రారంభించిన డిప్యూటీ సీఎం




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేటలోని గాంధీ మెమోరియల్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసినచిత్రకళ ప్రదర్శనను ప్రారంభించిన డిప్యూటీ సిఎం ఎస్.బి అంజాధ్ భాష.. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతరించి పోతున్న చిత్రకళకు జీవం పోసిన నాయిని గిరి అన్న డిప్యూటీ సిఎం ఎస్.బి అంజాధ్ భాష చిత్రకళా కారుడు నాయిని గిరి ని ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సిఎం త్వరలో కడపలో నాయిని గిరి చే చిత్రకళ ప్రదర్శన ఏర్పాటు చేయిస్తాము అన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట మునిసిపల్ ఛైర్మెన్ పోలా శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

### -భారత రాజ్యాంగ, న్యాయ (లా) దినోత్సవాల వేడుకలో జేసీ జి.గణేష్ కుమార్

**కడప, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ పరిరక్షణ.. మన అందరి బాధ్యత అని, అందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని జిల్లా జయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా.. కలెక్టరేట్ ప్రాంగణంలోని భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా జయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పందన హాలులో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని 26 నవంబర్ 1949న జాతికి అంకితం చేసి.. రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్న విషయాన్ని మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



మిగతా 2లో

### -భారత జాతీయ రాజ్యాంగ, న్యాయ (లా) దినోత్సవాల వేడుకలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, అందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని.. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.




ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని 26 నవంబర్ 1949న జాతికి అంకితం చేసి రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్న విషయాన్ని మనం

మిగతా 2లో

## స్టోనేజ్ ఫుడ్ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** పేద మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలలో ఉన్న స్టోనేజ్ ఫుడ్ పార్కును పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పట్టణంలోని పెన్నా నది సమీపంలో కోనేటి పృథ్వి సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టోనేజ్ ఫుడ్ పార్క్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రక్షతను ప్రజలు ప్రోత్సహించి వారి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. పెన్నా నది సమీపంలో ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి రావడానికి అన్ని రకాల సౌకర్యాలతో ఏర్పాటుచేసిన స్టోనేజ్ ఫుడ్‌పార్కును ప్రజలు వినియోగించుకోవాలన్నారు. పిల్లలకు క్రీడాప్రాంగణం స్విమ్మింగ్ పూల్‌జిమ్ సౌకర్యంతో పాటు పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలలో లభ్యమవుతున్నాయని వివరించారు. నాణ్యత మన్నిక కలిగి తక్కువ ధరలో అందుబాటులో ఉన్న ఈఫుడ్ పార్కును ప్రొద్దుటూరు ప్రజలు వినియోగిం చుకోవాలని తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు,ఆప్కాబ్ పర్సన్ ఇన్చార్జ్ మల్లెల ఝాన్సీ రాణి, వైసిపి పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, మహిళ అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, పాతకోట బలరాం రెడ్డి, కౌన్సిలర్లు, ఇన్నర్ విల్ ఉషా రెడ్డి, మహిళలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నీలకంఠేశ్వరునికి 1008 నెయ్యి దీపాలతో దీపారాధన

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలంలోని కనుములోపల్లి వద్ద వెలసిన నీలకంఠేశ్వర స్వామికి ఆదివారం రాత్రి 1008 నెయ్యి దీపాలతో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు సామా బాబు నిర్వహించారు.

మిగతా 2లో





## పంచాయతీ రాజ్ నాల్గవ తరగతి ఉద్యగుల సంఘం బద్వేలు సమితి ఎన్నికలు



**బద్వేలు మేజర్ న్యూస్:** కడప జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు నాగదాసరి రాజేష్ ప్రభుకుమార్ మరియు జిల్లా కార్యదర్శి సగిలి ప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈఎన్నికలలో బద్వేల్ సమితి అధ్యక్షునిగా షేక్. ఆరిఫ్, ఉపాధ్యక్షునిగా విద్యాసాగర్, అసోసియేట్ అధ్యక్షులుగా కె.సునీత, కార్యదర్శిగా సి.వెంకటరమణ, సహాయక కార్యదర్శిగా ఎస్.జీవన్ తేజ, కోశాధికారిగా పి.చంద్రశేఖర్, కో -ఆప్షన్ మెంబెర్ గా ఎన్.చెన్నమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా జిల్లా అధ్యక్షులు మరియు ఎన్నికల అధికారి అయిన ఎన్. రాజేష్ ప్రభుకుమార్ తెలిపారు.

## జనసేన పార్టీకి పెరుగుతున్న ముస్లింల మద్దతు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఓబిలి గ్రామంలో పర్యటించిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శిముఖరం చాంద్ మాజీ సర్పంచ్ హబీబ్ ని కలిసిపెనగలూరు మండలంలోని ఇతర ముస్లిం సోదరులను వారి మద్దతును ఈసారి జనసేన టిడిపి కూటమికి ముస్లింల ఓటును వేయవలసిందిగా చాంద్ కోరారు. దీనికి హబీబ్ సైతం మద్దతు పలుకుతూ మండలంలోని పలు సమస్యలపై ముస్లిం మైనార్టీలు పడుతున్న ఇబ్బందులపై చాంద్ కి వివరించారు. ఈ సందర్భంగా చాంద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల్లో తిరిగి ముస్లిం మైనార్టీల మద్దతును జనసేన పార్టీకి కూడబెట్టడమే తన లక్ష్యమని 2024 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీని గెలిపించుకోవడమే ధ్యేయమని చెప్పుకు వచ్చారు..ముస్లింల హక్కులను కాపాడడానికి కుల మత ప్రాంత విభేదాలు లేని జనసేనాని పవన్ కళ్యాణ్ అధికారం చేపడితేనే ఇవన్నీ సాధ్యపడతాయని చాంద్ అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు రాజంపేట యువనాయకుడు అబ్బిగారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ.. మనందరి బాధ్యత



**లింగాల మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ పరిరక్షణ.. మన అందరి బాధ్యత అని, అందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందల పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు కార్యకర్తలతో కలిసి అర్పించి స్వీట్లు పంచడం జరిగినది. ఈ సందర్భంగా శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న ఇండియా... రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవంగా కూడా జరుపుకుంటారు. 1949 నవంబర్ 26న భారతదేశం... రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ... రాజ్యాంగాన్నిస్వీకరించిందని అన్నారు ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, నవీన్ ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిట్ మెంబర్, కులాయప్ప తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు మరియు పులివెందులలో మండలం లొ యర్ర బల్లి హరిజనా వాడ లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటాకానికి పూల మాల వేచి యర్ర బల్లి హరిజనా వాడ ప్రజలు ఘన నివాళులు అర్పించారు.

## సంక్షేమ సారధికి అండగా నిలుద్దాం : జేసిఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్

**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించినటువంటి సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలుద్దామని పులివెందుల జెసిఎస్ కన్వీనర్ మరియు నాలుగవ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పేర్కొన్నారు. వాటిలో భాగంగా ఆదివారం స్థానిక అహొబిలాపురం కాలనీ నందు "ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గడప గడపకు ప్రజలవద్ధకు వెళ్లి, సంక్షేమ పథకాలు వస్తున్నాయా, వాలెంటీర్స్ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది ఇంటి ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలు యొక్క వివరాలు తెలియజేస్తున్నారా అని, వార్డు ప్రజలను వివరాలు అడిగి తెలుసుకుంటూ, ప్రతి ఇంటికి అమలైన పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలతో మమేకంగ కిషోర్ కలిసి మాట్లాడి గత ప్రభుత్వముకు మరియు ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించి, లిప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా, మధ్యవర్తి లేకుండా, లంచాలు లేకుండా, లిఅర్హత కలిగిన ప్రతి ఒక్కలి లిపేదవారికి సంక్షేమ పథకాలునులి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అని కిషోర్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు సచివాలయం కన్వీనర్లు ఈశ్వరయ్య,గండి ఆంజనేయులు,గృహ సారథులు పాల్గొనడం జరిగింది



## కనుల పండువగా కోటి మహా దీపోత్సవం





**కమలాపురం మేజర్ న్యూస్:** ఈ భూమిలో ఎక్కడా లేని విధంగా అత్యంత పురాతన దేవతా విగ్రహ మూర్తులు శ్రీమహాలక్ష్మీమోక్ష నారాయణ స్వామి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలిసిన దేవాలయం లో కోటి మహా దీపోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు. ప్రతి రోజు ఒకే వేదిక పై నిత్య కళ్యాణం జరిగే శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో కార్తీక మాస కృత్తికా నక్షత్ర శుభ యుక్త రోజైనా ఆదివారం నాడు సాయంత్రం కోటి మహా దీపోత్సవం కనుల పండుగగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూలమాలల అలంకరణలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచి విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేశారు. సాయంత్రం వేద పండితులు మంత్రోచ్చారణ ల మధ్య కోటి మహా దీపోత్సవం ప్రజ్వలన ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ, చేతుల మీదుగా నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తాధులు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని వల్లి దేవసేన సమేతంగా ఆలయ మాడవీధులలో మయూరవాహనంపై ఊరేగింపు నిర్వహించారు . కోటి దీపోత్సవం అనంతరం జ్వాలా తోరణం నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.కోటి దీపోత్సవానికి విచ్చేసిన భక్తాదులు అందరికీ ఆలయ సేవకుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద సేవా కార్యక్రమం నిర్వహించారు..

## నూతన శివాలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ఆనుంపల్లి గ్రామంలో వెలసిన నూతన శివాలయంలో బ్రాహ్మణుల వేదమంత్ర . ఉచ్చరణల మధ్య కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి భక్తులు మరియు బయట ప్రదేశాల నుండి వచ్చిన భక్తులతో శివాలయం కిటకిటలాడింది గ్రామంలోని మహిళలందరూ శివాలయం దగ్గరికి వచ్చి కార్తీక పౌర్ణమి దీపాలను వెలిగిస్తూ శివనామస్మరణతో గ్రామం పులకించబోయింది ఆ తర్వాత అఖండ జ్యోతిని వెలిగించడంతో ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ పేరుతో దాదాపు 30 నిమిషాల పాటు ఆ ప్రాంతమంతా శివనామస్మరణతో భక్తులు పరవశ్యంలో మునిగి పోయారు ఇంతటి మహత్తర అవకాశాన్ని దేవాలయ నిర్మాణము లో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తుల అందరికీ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు మండలంలోని చిట్వేలు శివాలయము నక్కలపల్లి రాజుగుంట శివాలయాలు భక్తులతో కటకటలాడాయి అనంపల్లిలో అఖండ జ్యోతి వెలుగులో నూతన శివాలయం ప్రజలకు చూడడానికి కనువిందు కలిగే చేసింది భక్తులు హర హర నమశ్శివాయ శంభో శంకర అని నిరంతరాయంగా అంటూ ఒక గంటపాటు జరగడం జరిగింది

## జ్వాలాతోరణంతో వెలుగొందిన వెల్లాల



**రాజుపాళెం మేజర్ న్యూస్:** పురాతన వెల్లాలలో వెలిసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో ఆదివారం రాత్రి కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాల తోరణాన్ని ప్రమిదలతో మహిళ భక్తులు వెలిగించారు గంగా పార్వతీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి మండల వైసీపీ నాయకుడు కానాల బలరాం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రమిదలు వెలిగించారు ఆకాశ దీపాన్ని కూడా వెలిగించి పూజలు చేశారు అలాగే ఆలయంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వీరభద్ర స్వామికి కూడా ప్రత్యేక పూజలు చేశారు ప్రతి ఏటా ఈ ఆలయంలో జ్వాల తోరణాన్ని ప్రమిదలతో వెలిగించడం జరుగుతూ వస్తోంది

## నీలకంఠేశ్వరునికి 1008 నెయ్యి దీపాలతో దీపారాధన

**(మొదటి పేజీ తరువాయి)** కార్తీక పౌర్ణమి సందర్భంగామహాలింగేశ్వర స్వామికి అభిముఖంగా 108 మీటర్ల పట్టు వస్త్రాలతో పత్తి రూపంలో ఆకాశదీపంలో 50 కేజీల నెయ్యితో సిద్దవటం మండల వైఎస్ఆర్సీపీ ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకుని అఖండ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం దంపతులు మహాలింగేశ్వర స్వామికి పుష్పయాగం, మంగళహారతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ యేకుల రాజేశ్వరి రెడ్డి, మండల కన్వినర్ నీలకంఠా రెడ్డి, మాజీ సర్పంచ్ కే.వి సుబ్బయ్య, సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**(మొదటి పేజీ తరువాయి)**ఇదే రోజును జాతీయ న్యాయ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాలను కూడా నిర్వహిస్తోంద ˇన్నాను. త్యాగానికి, కృషి, సడలని పట్టుదల, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అకుంఠిత దీక్షాదక్షతల కు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఆయన మేధా నిరతికి.. రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. అనంతరం డిఆర్వో గంగాధర్ గౌడ్ భారత రాజ్యాంగ గ్రంథంలోని ప్రియాంబుల్/ప్రవేశిక/పీఠికను ఆయన చదివి వినిపిం చారు. అనంతరం భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం రాజ్యాంగం అని ఆ గ్రంథాన్ని, న్యాయ చట్టాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ లతో పాటు డిప్యూటీ కలెక్టర్లు కౌసర్ భాను, ప్రత్యూష, మైనారిటీ కార్పోరేషన్ ఈడి డా.వల్లూరు బ్రహ్మయ్య, ఆర్ అండ్ బి ఎస్.ఈ. మహేశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా.. కలెక్టరేట్ లోని అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**(మొదటి పేజీ తరువాయి)** స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇదే రోజున జాతీయ న్యాయ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాలను కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. త్యాగానికి, కృషి, సడలని పట్టుదల, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అకుంఠిత దీక్షాదక్షతలకు.. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఆయన మేధా నిరతికి.. రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. అనంతరం డిఆర్వో సత్యనారాయణ.. భారత రాజ్యాంగ గ్రంథంలోని పీఠిక ను చదివి వినిపించారు. అనంతరం భారత రాజ్యాంగం భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం అని, న్యాయ చట్టాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణతో పాటు ఏవో బాలకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి, ఒకరికి గాయాలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలం కూచివారిపల్లి వద్ద ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. రాజంపేట పట్టణంలోని అగ్రహారానికి చెందిన పవన్ (17), రోహిత్ బైకుపై వెళ్తుండగా పడిపోయారు. ఈ ఘటనలో ఇంటర్ చదువుతున్న పవన్ అక్కడికక్కడే మృతిచెందాడు. రోహిత్కు తీవ్ర గాయాలయ్యాయి. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందా? లేక ప్రమాదవశాత్తూ అదుపుతప్పి పడ్డారా అనేది తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కారు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సింహాద్రిపురం క్రైమ్ మేజర్ న్యూస్:**యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన తిప్పలూరు వెంకటసుబ్బయ్య (37 సంవత్సరాలు) సింహాద్రిపురం మండలం బలపనూరు లో మల్లి పెళ్లి చూసుకుని కుటుంబ సభ్యులతో శిల్పారామం చూడటానికి బయలుదేరుతూ కుటుంబ సభ్యులను బస్ లో రమ్మని, తను కారు లో ప్రయాణం చేస్తూ దొండ్లవాగు సమీపంలో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ఉన్న అతన్ని ఆ దారిన వస్తున్న కారు వాహన దారులు ఆపి ప్రమాదానికి అయిన అతన్ని చికిత్స కోసం ప్రాంతీయ ఆసుపత్రి కి తీసుకుని రాగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రాంతీయ ఆసుపత్రి లోని పోస్ట్ మార్టం లో ఉంచారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు కుటుంబ సభ్యులు, పిల్లలు శోకం లో ఉన్నారు.

## ఆశ్రమంలో అన్నదానం



**కాశినాయన మేజర్ న్యూస్:** మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున వివేకానంద సేవాశ్రమం లోని అనాథలకు ఆదివారం గంగన్న పల్లె సర్పంచ్ బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నదానం చేశారు. గంగన్న పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బసిరెడ్డి సుబ్బారెడ్డి 9 వ వర్థంతి సందర్భంగా ఆయన కుమారుడు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మరియు ఆయన సతీమణి నాగమణి ఆశ్రమం లో సేద తీరుతున్న అనాథలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల జ్ఞాపకార్థం, మన ఇళ్ళల్లోని శుభకార్యాలను ఇలాంటి అభాగ్యుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేసి మానవత్వం చాటుకోవాలని తెలిపారు. అదేవిధంగా తన తల్లిదండ్రులను జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తానని కూడా తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, ముత్తుముల రామతులసి లు పాల్గొన్నారు

## మహిళలకు చీరల పంపిణి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆదివారం వీరబల్లి మండలం, సోమవారం కాలనీలో గంటా ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు గంటా నరహరిమహిళలకు చీరలు పంపిణి చేశారు.గంటా నరహరి మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆరాచకాలు ఎక్కువైయ్యాయని, కక్ష సాధింపే ప్రధానంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, కావున రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారిని భారీ మెజారిటీతో గెలిపించడానికి అందరూ కృషి చెయ్యాలని హితవు పలికారు.ఈ కార్యక్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాగర్, సుబ్బ నరసయ్య,నాగముని రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ జయరాం రెడ్డి, సీనియర్ నాయకుడు పోల్లి నాగ సుబ్బయ్య నాయుడు, అబ్బురి నాగరాజు నాయుడు, కార్యకర్తలు, యువత, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో తెదేపాలో పలువురి చేరిక

**మైదుకూరు మేజర్ న్యూస్ :** వైకాపా నుండి తెదేపా లో పుట్టా సమక్షంలో చేరిన మూలే పెద్దిరెడ్డి,అనుచరవర్గం మైదుకూరు మండలం పప్పనపల్లే పంచాయతీ ఓబులాపురం గ్రామానికి చెందిన మూలే పెద్దిరెడ్డి,వెంకటరామిరెడ్డి, నారాయణ, పూజారి వెంకటేశు,పాలూరు రాజా,నాగిరెడ్డి తదితరులు మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో వైకాపా నుండి టిడిపి లో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై విసుక చెంది టిడిపిలో చేరయడం జరిగినది. టిడిపిలో చేరిన వారందరికీ తెలుగుదేశం పార్టీ నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.



# భారత సైన్యానికి ఆయువు పట్టు ఎన్.సి.సి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎన్.సి.సి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.చిత్తూరు 35వ బెటాలియన్ పిలుపు మేరకు కళాశాలలోని ఎన్.సి.సి. క్యాడెట్లు ఎన్.సి.సి దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.డి శ్రీనివాసులు హాజరయ్యారు.ఎన్.సి.సి క్యాడెట్ల చేత గార్డ్ ఆఫ్ హానర్ తీసుకున్న ఆయన మాట్లాడుతూ ఎన్.సి.సి అనేది విద్యార్థులకు శారీరక దారుఢ్యాన్ని,మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని,దేశ సేవ చేసే అవకాశం కల్పిస్తుందని,అందువల్ల అవకాశం వస్తే విద్యార్థులు ఎన్.సి.సిలో చేరడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.భారత సైన్యానికి ఎన్.సి.సి ముడిపదార్థం లాంటిదని ఎన్.సి.సి సర్టిఫికెట్లు కలిగి ఉంటే భారత సైన్యంలో ఉద్యోగం పొంది,దేశ రక్షణలో పాలుపంచుకోడానికి,దేశ సేవ చేయడానికి సులభంగా అవకాశం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఎన్.సి.సి క్యాడెట్లు,సి.టి.ఓ తదితరులు పాల్గొన్నారు.

## 29న పులివెందులలో దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి సహకారంతో, పులివెందుల పట్టణం నాలుగు రోడ్ల కూడలి, గాంధీ సర్కిల్ సమీపంలో గల అహోబిలపురం మెయిన్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల దివ్యాంగులకు అలింకో సంస్థ ద్వారా సహాయ పరికరాల పంపిణీ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు, ఈ శిబిరానికి ఉపకరణాలకు అర్హులైన దివ్యాంగులందరూ హాజరై వాటిని పొందవచ్చునని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ లో పులివెందుల పట్టణం పాత బస్టాండ్ దగ్గర గల రవణప్ప సత్రం పాఠశాలలో, ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సహకారంతో, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (అలింకో) భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో వైద్య పరీక్షలు చేయించుకుని అర్హత పొందిన వివిధ ఉపకరణాలకు అర్హత పొందిన దివ్యాంగులకు ఈనెల 29 న బుధవారం అహోబిలపురం ఉన్నత పాఠశాలలో ఎంపీ చేతుల మీదు గా పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందనిలి , లిమోటర్రైస్డ్ ట్రైసైకిల్లు, వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిళ్ళు, రొలేటర్లు, సీపీ చైర్లు, డిజిటల్ చెవిటి మిషన్లు , వాకింగ్ స్టిక్స్, ఎల్బో స్టిక్స్, చంక కర్రలు, అందులకు మొబైల్ ఫోన్లు, బ్లైండ్ స్టిక్స్ తదితర ఉపకరణాలు ఈ క్యాంప్ లో దాదాపు 7వందలమంది కి పైగా అందజేస్తారని, అర్హులైన దివ్యాంగుల వివరాలు వివిధ సచివాలయాల వాలంటీర్ల వద్ద మరియు ఎంపీడీవోల వద్ద లభిస్తాయని, పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల మున్సిపాలిటీ, రూరల్, లింగాల, తొండూరు, వేముల, వేంపల్లి, చక్రాయపేట మండలాలకు చెందిన లబ్ధిదారులైన వికలాంగులందరూ తమకు మంజూరైన సహాయ పరికరాలను ఈ శిబిరంలో పొందవచ్చునని, ఈనెల 29న ఉదయం ఏడు గంటల నుండి ఎంపీ ఆధ్వర్యంలో సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం మొదలవుతుందని, అర్హులైన లబ్ధిదారులు తమ టోకెన్ రశీదు, వికలాంగుల సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డ్ , పాస్పోర్ట్ సైజు ఫోటోలతో శిబిరానికి హాజరుకావాలని, గతంలో శిబిరానికి హాజరుకాని వికలాంగుల దరఖాస్తులు కూడా స్వీకరించబడునని, ఈఅవకాశాన్ని నియోజకవర్గంలోని దివ్యాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని దాదాపు 700 మందికి పైగా దివ్యాంగులకు చేయూతనందించే ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి ఏపీ దివ్యాంగుల నెట్వర్క్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9247339815 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## ఆదర్శ మున్సిపాలిటీ అంటే ఇదేనా?

### -డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్



**రాయచోటి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన రాయచోటి మున్సిపాలిటీ లో పారిశుధ్య నిర్వహణ గాడి తప్పిందని, పట్టణం లో ఎక్కడికక్కడే చెత్తాచెదారం దర్శన మిస్తోందని, వున్న కాలువలు పూడికలతో నిండి కంపుకొడు తున్నాయని, వార్డుల్లో పరిస్థితి మరింత అధ్వానంగా మారిందని, పారిశుధ్య పనులపై పూర్తిగా పర్యవేక్షణ కొరవడిందని దీంతో ఒక వైపు ఎండలు. మరోవైపు దోమలతో పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీధి ప్రజలు రోగాలతో ఆసుపత్రుల పాలవు తున్నారని పట్టణంలో పారిశుధ్యం పడకేసినా సంబంధిత అధికారులు చొరవ చూపక పోవడం బాధాకరమని డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన డీసీసీ ఉపాధ్యక్షుడు ధర్బర్ భాష, మాజీ పట్టణ అధ్యక్షుడు ఫారుక్ లతోకలసి పర్యటించారు.ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రేడ్ వన్, ఆదర్శ మున్సిపాలిటీ అంటే ఇదేనా? అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సుమారుగా 90 వేల మంది ఓటర్లు వున్న మున్సి పాలిటీ పరిధిలోని 36 వార్డుల లో కొన్ని వార్డులైతేఅద్వానంగా ఉన్నాయి, సిసి రోడ్లు లేవు, సైడ్ కాల్వలు లేవు, మట్టి రోడ్ల అంత గుంతల మయం, రాత్రిపూట కరెంటు పోతే పాదాచార్యులు, ద్విచక్రవాహనదారులు గుంతల్లో పడి కాళ్లు చేతులకు గాయాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి అన్నారు.9వ వార్డు లో వెంటనే మౌళిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదు. పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణ మన్నారు.ప్రధానంగా వార్డుల్లోఎప్పటికప్పు డుచెత్తాచెదారాలను తొలగించడం లేదు. వున్న కాలువల్లో పూడికలు తీయిం చడం లేదు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. వార్డు వాసులు నానా అవస్థలు పడుతున్నా అధికారులు స్పందించక పోవడం బాధాకరం. మలేరియా, డెంగ్యూ వంటి ఇతరత్రా వ్యాధుల బారిన పడితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన మున్సిపాల్ అధికారులపై మండిపడ్డారు.ప్రజారోగ్యంపై దృష్టి సారించకపోతే ఎలా? అంటూ ప్రశ్నించారు.ముస్లిం మైనార్టీల ఓట్లతో అధికారాన్ని చేపట్టిపదవులను అనుభ వి స్తున్న ప్రజాప్రతినిధి, నాయకులు, ప్రజా సమస్య లను గాలికి వదిలేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిజమైన ఆదర్శ మున్సిపాలిటీ ఎలా ఉంటుందో పట్టణప్రజలకు చూపిస్తామన్నారు.





## వైభవంగా ప్రణవ ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ట

**వాల్మీపురం మేజర్ న్యూస్:** వాల్మీపురం పడమర పొలిమేర ధర్మపథం శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ సమూహ దేవాలయంలో ఆదివారం వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రణవ ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ట , మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 43 మంది దేవతామూర్తులు గల 32 అడుగులు ఎత్తుగల ప్రణవ ధ్వజస్తంభంలోని శ్రీ గురు దక్షిణామూర్తి, గురు దత్తాత్రేయ, కాలభైరవ, శ్రీ వీరభద్రస్వామిలకు విశేష పూజలు నిర్వహించారు. షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, పీలేరు విరూపాక్షం కుమార్ శాస్త్రి, బెంగళూరు రుత్వికులచే నవదుర్గ, అష్టలక్ష్మి, దశావతారమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో నవ చండీయాగం, నక్షత్రిష్టి యాగం, దశ శాంతి హోమాలు, కుంభ సంరక్షణ, దశ శాంతి హోమాలు, నవగ్రహ హోమాలు, సుందరకాండ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు ప్రణవ ధ్వజస్తంభ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శ్రీ సిద్ధి గణపతి, ఆంజనేయస్వామి, శనేశ్వరస్వామిలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

## ఘనంగా పవిత్రోత్సవాలు



**చక్రాయ పేట మేజర్ న్యూస్:** చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో కార్తీక మాసంలో జరిగే పవిత్రోత్సవాలలో మూడవ రోజు త్రికాల ఆరాధన , చతుఃస్తానార్చన, మన్యుసూక్త హోమం, పంచముఖి హనుమాన్ మూలమంత్ర హోమం, స్తపన తిరుమంజనం, లఘు పూర్ణాహుతి, గోష్ఠి, తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. యాగ్నీక స్వామి బివిఎస్ఎస్ఎల్ఎన్ఎస్ రామానుజాచార్యులు శిష్య బృందంచే ఈ కార్యక్రమాలను నిర్వహించారు. వీరికి ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, వేద పారాయణదార్ రామమోహనశర్మ సహకారమందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ పాల్గొన్నారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థలంను ఎవ్వరూ మరవకూడదు..!

**- డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి - వంటశాలకు విరాళం ఇచ్చిన డాక్టర్**

**దువ్వూరు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఏ స్థాయిలో ఉన్నా ఎక్కడ ఉన్నా పుట్టిన ఊరుని మరిచిపోకూడదని ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని విజయవాడలో వైద్య వృత్తిలో ఉంటున్న మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గుడిపాడు గ్రామంలో రామాలయం నందు వంటశాలను నిర్మించినందుకు అయిన నిధులను డాక్టర్ రామ సుబ్బారెడ్డి అందజేశారు. ఆ వంటశాలను ప్రారంభించడం జరిగింది. అలాగే డాక్టర్ రామ సుబ్బారెడ్డి దంపతులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు వైకాపా శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర ఆప్కో చైర్మన్ మల్లెల ఝాన్సీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి గోపిరెడ్డి బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం విజయవాడలో స్థిరపడి అక్కడే మానసిక వైద్యులుగా సేవలందిస్తూ ఎంతోమందికి మెంటల్ గా ఉన్న వారిని పరీక్షించి నయం చేశారని వారు కొనియాడారు. పుట్టిన ఊరు దువ్వూరు మండలం గుడిపాడు గ్రామం మర్చిపోకుండా రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చి గ్రామంలో అందరితో మాట్లాడి పుట్టిన ఊరికి చేయూత నివ్వడం సంతోషం వ్యక్తం చేశారు. కళ్యాణ మండపంలో వంటశాలను నిర్మించారని ఇండ్ల రామసుబ్బారెడ్డిని వారు అభినందించారు. డాక్టర్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తను పుట్టిన ఊరు అభిమానంతో గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి యువత మంచి పుస్తకాలు చదివి జ్ఞానం సంపాదించుకోవాలని ఏర్పాటు చేస్తున్నామన్నారు.



ఈ కార్యక్రమానికి అధ్యక్షత కర్నాటి ఎల్లారెడ్డి వహించారు. ఇండ్ల రామసుబ్బారెడ్డి దంపతులను ప్రతి ఒక్కరూ సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ వెన్నపూస కొండారెడ్డి కమిటీ సభ్యులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు.

## ఘనంగా శ్రీభక్త కనకదాస జయంతి వేడుకలు





**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని కురువ సంఘ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీభక్త కనకదాస జయంతి వేడుకలను కురువ సంఘ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ శాసనసభ సభ్యులు పార్థసారథి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు కురువ సంఘ నాయకులు బ్యాండ్ వాయిద్యాలతో బాణాసంచా పేలుస్తూవారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశ్రీశ్రీ భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కురువ సంఘ సంప్రదాయ దుస్తులను ధరించి నృత్యాలను నిర్వహించారు. పార్నపల్లి రోడ్డు సిండికేట్ బ్యాంకు వద్ద నుండి కురువ సంఘ నాయకులు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపీ గోరంట్ల మాధవ్, పార్థ సారథి తదితరులు పాల్గొని అక్కడనుండి పూలంగల సర్కిల్ వెంకటేశ్వర్ స్వామి దేవస్థానం మీదుగా పాత ఆర్టిసి బస్టాండ్ అక్కడనుండి కడప రోడ్డులోని చందమామ దాబా సమీపంలో ఉన్న ఎస్ఎన్‌బి కళ్యాణ్ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎన్‌బి కళ్యాణమండపంలో కురువ సంఘ నాయకులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ కురబల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ భక్త కనకదాస కర్ణాటక రాష్ట్రం ధార్వాడ జిల్లాలో బాడ అనే గ్రామంలో 1488వ సంవత్సరం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో కురుబ బీరప్ప గార్ల పుణ్య దంపతులకు జన్మించారన్నారు. తిమ్మప్పను నామదేముతో కనకనాథుడై పరిపాలిస్తూ ఆ తర్వాత భక్త కనక దాసుగా అవతరించి మహా గొప్ప భక్తుడై, వాగ్గేయకారుడై తన రచనతో ప్రపంచాన్ని ప్రభావితం చేశారన్నారు. అప్పటినుండి గొప్ప వాక్య కారుడుగా జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నందు శ్రీకనకధాస జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని కురుబ కులస్తుల ఆత్మీయతతో ఇంత గొప్ప ర్యాలీ నిర్వహించి గొప్ప పండుగలా చేయడం చాలా అభినందనీయమన్నారు. కురబ కులస్తులంతా ఐక్యతతో ఉంటే దేనినైనా సాధించవచ్చు అన్నారు. రాజకీయంగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ ఏకతాటిపై నడవాలన్నారు. కురబల ఐక్యత దేశవ్యాప్తంగా చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కులస్తులు టీచర్ లక్ష్మీనారాయణ , రాష్ట్ర కురబ సంఘ నాయకులు లింగ ప్రసాద్ , ఈశ్వరయ్య, మల్లికార్జున, నాగభూషణం, జిల్లా నాయకులు, మహేష్, హరినాథ్ ,చంద్రశేఖర్, ఎం హరినాథ్,శివ కొండయ్య, గంగ ప్రసాద్, చంద్రమోహన్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతికి పార్టీలు,కులాలకతీతంగా సహకరించాలి

**- బీసీ కుల జనగణ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బిసి కుల జన గణనను పారదర్శకంగా చేపట్టి,రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావాల్సిన హక్కులను కల్పించాలని బీసీ కుల జనగణన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పునరుద్ఘాటించారు.ఆదివారం మదనపల్లి పట్టణం,బెంగళూరు రోడ్డు,నక్కలదిన్ని షటిల్ కోర్టులో వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బిసి కుల జనగణన అంశంపై రాజ్యాంగబద్ధ హక్కుకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్,తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ దొరస్వామి నాయుడు,తెలుగుదేశం నాయకులు ఆర్.జె.వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ రఫీ,సేవాదళ్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ అలీ,భారతీయ అంబేద్కర్ సేన లక్ష్మీనారాయణ,రెడ్డప్ప, బహుజన సేన వ్యవస్థాపకులు శ్రీచందు,అఖిలభారత బంజారా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అమరేంద్ర నాయక్ ,బీసీవై పార్టీ రమేష్ యాదవ్,ఈడిగ సంఘం అధ్యక్షులు కే.కృష్ణప్ప, జైభీమ్ సేఫ్ అధ్యక్షులు చిట్టిబాబు,వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు సద్దల జయసింహ,మదనపల్లి టౌన్ అధ్యక్షుడు వలసల మంజునాథ్,అరవ నిర్మలమ్మ ,నాయని జగదీష్,అడప సురేంద్ర,కే.రెడ్డమ్మ,గజ్జల రెడ్డప్ప,దేవా,మునగమాను రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ తరతరాలుగా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని తమ హక్కుల సాధన కోసం ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు.రాయలసీమ జిల్లాలలో 32 నియోజకవర్గాలలో వాల్మీకుల ప్రభావం వుందని,నీలం సంజీవరెడ్డి కంటే ముందు వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారన్నారు. అనంతరం జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ వాల్మీకి రిజర్వేషన్ల అంశాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి మద్దతునిస్తామన్నారు.అడవు లలో జంతువులకు గణాంకాలు ఉన్నాయని,కాని దేశ వ్యాప్తంగా బిసిల కుల జనగణన లేకపోవడం అన్యాయమన్నారు.జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రదాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్ మాట్లాడుతూ బిసి కుల జనగణనను స్వాగతిస్తున్నామని,అయినా ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహిస్తుందనే నమ్మకం లేదన్నారు. అనంతరం ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిజంగా బిసి కుల జనగణన చేయాలని భావిస్తే పారదర్శకంగా చేపట్టాలన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఖచ్చితమైన వివరాలతో బిసి కుల జనగణన చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. పలు రాజకీయ పార్టీ నాయకులు,కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ తరతరాలుగా అజ్ఞానం,అమాయకత్వం, మూఢనమ్మ కాలు, మూఢ విశ్వాసాల గ్రామీణ వైద్యం,విద్యాభ్యాసం లేక సమాజంలో ఇమడలేకపోవడం, సంస్కృతి సాంప్రదాయాలు, వేషధారణ, బ్రతుకుతెరువు కోసం కులవృత్తులపైనే ఆధారపడటం బిసిలు శాపగ్రస్తులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కుల జనగణనపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి తమ ఆహ్వానం మేరకు విచ్చేసి జయప్రదం చేసిన వివిధ పార్టీల నాయకులకు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## హెచ్ఐవి రోగులకు బియ్యం పంపిణీ

- జనచేతన సంస్థ ఎం అండ్ ఈ ఆఫీసర్ వెంకటేష్ వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ వారోత్సవాలని పురస్కరించుకొని జనచేతన సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక సీఎస్ఐ చర్చిలో ఆదివారం 45 మంది హెచ్ఐవి రోగులకు ఉచితంగా 20 కేజీల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా జనచేతన సంస్థ ఎం అండ్ ఈ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలోని ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపరాదని,వారిని ఆదరించాలన్నారు.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు తీసుకొని,పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.తమ సంస్థ తరఫున హెచ్ఐవి రోగులకు బియ్యం అందజేయడం ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యకమంలో జనచేతన సంస్థ ఓఆర్ డబ్ల్యూ రజియా సుల్తానా,సీఎస్ఐ చర్చి ఇంచార్జి జీవన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల వ్యాప్తంగా శివాలయాల్లో కార్తీకపౌర్ణమిసందర్భంగాభక్తులుభక్తిశ్రద్ధలనడుమ దీపోత్సవ వేడుకలు జరుపుకున్నారు.సుండుపల్లి విరూపాక్ష,తిమ్మసముద్రం చంద్రమౌళీశ్వర స్వామి ఆలయాల్లోకన్నులపండుగగాదీపోత్సవ వేడుకలు,ప్రత్యేక పూజలు నిర్వ హించారు.తిమ్మసముద్రంకార్యక్రమంలోభక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడారానికి ఆర్థిక సహాయం

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణం నుండి ప్రపంచ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ "థాయిలాండ్" కు ఎంపికైన కావేటీ భవ్య శ్రీ కి దాతలు ఆర్థిక సాయం అందించారు."కామెన్ మెన్ చారిటబుల్ ట్రస్ట్"" సభ్యులు,దాతల సహకారంతో ట్రస్ట్ సభ్యుడు రాజారెడ్డి చేతులు మీదుగా భవ్య శ్రీ , తల్లిదండ్రులకు రూ.16వేలు చెక్కు ద్వారా ఆర్థిక సాయం అందించారు, ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా ట్రస్ట్ అధ్యక్షులుజూటూరు విజయ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..



# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో రామాంజనేయ నగర్ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యద్ధారెడ్డి, వార్డు కౌన్సిలర్ కరీముల్లా వారి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా విచ్చేసి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల తో మమేకమై వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు విద్యా వైద్యం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేయడంతో పాటు దేశంలో ఎక్కడ అమలులో లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలోజిల్లాసెక్రెటరీ బాబ్జి, ఎస్సీ ఎస్టీ మార్టిన్ నెంబర్ నారాయణ, రమణయ్య, మురళి సత్యనారాయణ నరసింహులు జకరయ్యపాల్గొన్నారు

# జె.బి.వి.యస్ ధి ప్రెసెర్వ్వర్ సేవ సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**కడప మేజర్‌న్యూస్ :** రక్త దానం చేయడం వల్లన ఒక రూపాయి కర్చులేకుండ మనిషి ప్రాణం కాపాడవచ్చు అనీ 30 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెం ట్ కల్నల్ రాజ్ కుమార్ తపా అనారు.జె. బి. వి.యస్.ధి ప్రెసెర్వ్వర్ సేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక తెలుగు గంగ లో జరుగుతున్న ఎన్.సి.సి క్యాంప్‌లోరక్తదానశిభిరం ఎర్పాటు చేసారు. ఈ సందర్భంగా సమస్త అధ్యక్షుడు అశోక్ రక్తదానం చేయడం వలన ఒక మనిషి ప్రాణాన్ని కాపాడడమే కాకుండా రక్తం శుద్ధి అవు తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఏడాదికి రెండుసార్లు అయినా రక్తదానం చేయాలని ఈ కార్యక్రమంలో సేవా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసిన ఎన్.సి.సి కాడెట్స్ చూస్తుంటే తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది అన్నారు, మన సమస్త ఆధ్వర్యంలో గత ఆరు నెలలలో 640 కు పైగా యూనిట్స్ బ్లడ్ బ్యాంక్ కు అత్తయ్య అవసరం ఉన్నవారికి అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త సహకారం అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి, హెచ్. డి. ఎఫ్. సి బ్యాంక్ వారికి తన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మానికి అతిథిగా విచ్చేసిన రెడ్ క్రాస్ ప్రత్యేకఅధికారిమాట్లాడుతూయువత సేవా దృక్పథంతో ముందుకు వచ్చి ఈ రక్తదాన శిబిరాన్ని జయ ప్రదం చేసినందుకు గర్వంగా ఉంది అలాగే ఇం తటి ఈ చిన్న వయసులో మంచి సేవా కార్యక్ర మాలు చేస్తున్నందుకు అభినందిస్తున్నాన న్నారు. ప్రణయప స్థితిలో ఉన్న, సంకట పరిస్థితి లో ఉన్న వారికీ మన రక్త వారికీ వారి కుటుంబాలకు సంతోషాన్ని ఇస్తుందని వారివారి రక్తాన్ని ఉచితంగా ఇస్తున్న యువత చాల విలువైన పని అని ఇలా ంటి పని కోసం జిల్లా యువత మరింత గా నడుం బిగించాలనిఎన్.సి.సిఅధికారులు నీలయ్య, మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన హెచ్. డి. యఫ్ సి బ్యాంకు శివ మాట్లాడుతూ ప్రాణాలను కాపాడి అనేక మందికి పునర్జన్మ ఇస్తున్న యువతకు సలాం అని అయన. తెలియ చేసారు.యన్. యస్. యస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నేను భాగ స్వామ్యం పొందినందుకు ఆనందంగా ఉంది మరియు తనవంతు తన దేశ సేవకు ఏ విధంగా సహాయ పడగలను ఆ విధంగా సహా యం చేయడానికి ముందు ఉంటానన్నారు. ఈ రక్త దాన శిభిరం దాదాపు 40యూనిట్స్ పైగా రక్తాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్ర ౯మంలో సంస్థ ప్రతినిధులు యన్. యస్. యస్. వాలంటీర్ షేక్ అయిషా,ఎస్ సల్మాన్, బీ లక్ష్మీకాంత్, మునివర్ధన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి



### భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం ఉదయంజమ్మలమడుగు మునిసిపాలిటీ పరిధిలోని కన్నెలూరులో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి భవిష్యత్తుకు గ్యార ంటీ హామీ పత్రా లను(బాండ్) పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగుదేశంపార్టీఅధ్యక్షుడు చంద్ర బాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి ప్రయో జనం చేకూర్చేలా సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇందులో మహిళలకు,రైతులకు, నిరుద్యో గులకు, పిల్లలనుస్కూల్స్ కు పంపే తల్లుల కొరకు పథకాలు ప్రవేశ పెట్టారు.ఆ పథకాల ద్వారా ఎంత లబ్ది చేకూరు తుందని ఒక పత్రం మీద(బాండ్) రాసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా,చంద్రబాబునిముఖ్యమంత్రిగా గెలిపించాలనికోరారు.రాష్ట్ర కార్యదర్శి రమ ణారెడ్డి, జిల్లాఅధికారప్రతినిధిశ్రీనివాసులు,నవనీశ్వర్ రెడ్డి, శివారెడ్డి,యూనిట్,బూత్,ఇన్చార్జులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో వైఎస్ జగన్ సుపరిపాలన

### ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు - పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ పార్లమెంట్ సభ్యులు శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు,వై ఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం" సందర్భంగా వైఎస్సార్ సర్కిల్ మోర్ సూపర్ మార్కెట్ దగ్గర ఉన్న డా బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు. తదుపరి రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించడంతో పాటుగా,అంబేద్కర్ స్ఫూర్తితో బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేపట్టిన సంస్కరణలు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాల మీద మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో ,మున్సిపల్ చైర్మన్ డా "వల్లెపు వర ప్రసాద్,మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ,సివిల్ సప్లై డైరెక్టర్ హోల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫిజ్ ల్లా,జేసీఎస్ కన్వీనర్స్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, పురుషోత్తం, కోడిరమణ , విజయ్ నాయుడు, శేషయ్య గౌడ్,డానియల్, దాసరి చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, మూర్తి, సూరి,వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులకు,రాష్ట్ర డైరెక్టర్లకు,పట్టణ కన్వీనర్లు, కౌన్సిలర్ లు,మిగతా తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,సచివాలయం కన్వీనర్ లు, గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మా నాయకులను విమర్శించే అర్హత నీదీ కాదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రజనీ సురేంద్ర

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గ వైకాపా బీసీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ గంట్ల రజనీ సురేంద్ర విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పెద్దిరెడ్డి కుటుంబాన్ని జనసేన పార్టీ నాయకుడు రాందాస్ చౌదరి విమర్శించడం తగదని మదనపల్లి లో వార్డు మెంబర్ గా గెలవాలేని నువ్వు పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తగదు అని రజనిసురేంద్ర అన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు గానీ ఎవరు చేయలేని అభివృద్ధిని మా నాయకులు చేసి చూపించారని అలాంటి వారిని రాందాస్‌చౌదరివిమర్శించడంఅతనిచేతగానితనమనిఅన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు,తాగునీరు,మురికినీటికాలువలు, నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి ఎంతోచేశారని, వచ్చే ఎన్నికలలో మా నాయకులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామనిమళ్లీమనముఖ్యమంత్రివైయస్‌జగన్మోహన్‌రెడ్డి రెండవ సారిముఖ్యమంత్రినిచేసుకుంటామనివిలేకరులసమావేశంలో అయన అన్నారు.

# చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం తథ్యం

### తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు:కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం టి కమ్మపల్లి, టి.బలిజపల్లి అరుంధతివాడ,హరిజనవాడ లో రైల్వే కోడూరుతెలుగుదేశం పార్టీ ఇంచార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆదేశాలతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్యారెంటీ పత్రాలను అందజేసి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు కలిగే ప్రయోజనాలను, పథకాలను తెలి యజేస్తూ గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, తెలుగు మహిళ దుద్యాల అనితదీప్తి,కాపెర్లచంద్రశేఖర్‌నాయుడు,మాజీశాప్‌డైరెక్టర్‌దుద్యాల జయచంద్ర, మామిళ్ళరామయ్యతెలుగుయువతకార్యదర్శినగిరిపాటి సంతోష్ కుమార్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఘనంగా 74 వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**బద్వేల్ మేజర్ న్యూస్** :,ఆదివారం బద్వేలు పట్టణం లో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుక బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డునందు గల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులు గా జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి గానుగపెంట శ్రీనివాసులు హాజరై రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం హాజరైన వారందరిచేత రాజ్యాంగ పీఠిక చదివించి రాజ్యాంగం యొక్క పుస్తకాలను అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు.గానుగపెంట శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరాయిపాలనలో మగ్గిన భారత ప్రజలం ఎందరో మహనీయుల త్యాగఫలం 1947 ఆగస్టు,15 న స్వతంత్ర భారత దేశంగా అవతరించి దేశ ప్రజలందరం స్వేచ్ఛగా జీవిస్తున్నాము.డా.బి.ఆర్ అంబేద్కర్ గారి అధ్యక్షతన రచించిన భారత రాజ్యాంగం 1949 నవంబరు 26 న రాజ్యాంగ పరిషత్ ఆమోదించడమైనది.ఆనాటినుండి భారత దేశంలో ప్రజల చేత ప్రజల కొరకు ఓటు ద్వార ప్రజలు ఎన్నుకున్న ప్రజాస్వామ్య పాలన జరుగుతున్నదన్నారు.గురుమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్యవాదులందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.భారత రాజ్యాంగం 1950 నవంబర్ 26 నుండి అమల్లోకి వచ్చింది ఆనాటినుండి నేటివరకూ దేశ ప్రజల సాంఘీక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం పెంపొందించడానికి స్వతంత్రులుగా జీవించడానికి భారత రాజ్యాంగం పనిచేస్తున్నదని. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలకంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగివున్నదని మన్ననలను పొందినదన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ఆశయ సాధన సమితి రాష్ట్ర నాయకులు కావేటి రమేష్ యాదవ్,జాతీయ బి.సి సంక్షేమ సంఘ కడప జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.రమణ యాదవ్,యాదవ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు పి.శేఖర్ యాదవ్,పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జిల్లా నాయకులు యం.పిచ్చయ్య, జాతీయ బి.సి సంక్షేమ సంఘ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు పి.అనిల్ కుమార్ రాజు ,ఆవాజ్ కమిటి అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ సత్తార్,షేక్ అన్వర్ బాష,సభ్యులుకె.బిరసూల్,ఖాజాగౌస్, మహ మ్మదాలి, డి.వై.యఫ్.వై పట్టణ కార్యదర్శి జి.నాగార్జున, సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య, రజక సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, డి.హెచ్.పి.యస్ రాష్ట్ర నాయకులు వెంకటరమణ, సి.పి.ఐ నాయకులు ఇమ్మానియేల్, లెక్చరర్ డా.రవికుమార్, బి.సి నాయకులు సి.రంగరాజు, కుంభగిరి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



**పోరుమామిళ్ల మేజర్న్యూస్** : 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగాఆదివారంపోరుమామిళ్లఅటవీ రేంజ్ కార్యాలయం లో రేంజ్ అధికారి వెంకట రమణారెడ్డి బాబా సాహెబ్అంబేద్కర్కు పూలమాల వేసి నివాళులర్పించారు. డీఎఫ్ఓఆదేశాల మేరకు సిబ్బంది తో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞచేపించారు. ఈ కార్యక్ర మంలో సెక్షన్ అధికారులు రమణ, రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, బీట్ అధికారులు కరుణాకర్, కిషోర్,దస్తగిరి, భారతి,శుభాసిని,అంజిడాగ్స్క్వాడ్హాసన్బాషాసిబ్బంది పాల్గొన్నారు.

**ఆహార విజ్ఞాన శాస్త్ర కళాశాలలో**

**పులివెందుల రూరల్ మేజర్న్యూస్** : పులివెందుల పార్నపల్లి రోడ్డు సమీపాన ఉన్నటువంటి ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ బేగ్ మరియు



ఇతర అధ్యాపకులు విద్యార్థులు కలిసి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వాటిలో భాగంగా రాజేష్ భారత రాజ్యాంగం పీఠికను విద్యార్థులు కళాశాల అధ్యాపకులు సిబ్బంది చేత చదివి వినిపించడం జరిగింది. అనంతరం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ బేగ్ భారత రాజ్యాంగం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ, నివేదిత, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, రాజశేఖర్, ఎన్ వి సుబ్బారెడ్డి, కే సుబ్బారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : పట్టణంలో 70వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, సర్పంచ్ బుడిగి శివయ్య ఉపసర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు తుమ్మల సురేష్,జడ్పిటిసి పాలెం కోట రత్తమ్మ,ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు రమేష్,వార్డ్ మెంబెర్స్,కరీముల్లా, ఆజాద్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి**

**కలసపాడు మేజర్న్యూస్** : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలసపాడు ఆర్టీసీ బస్టాండ్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా దళిత నాయకులు పగిడి తామస్ సగిలి బాబు ప్రసాద్ వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నిజమని నిజమైన దేశభక్తిని భారతదేశానికిస్వాతంత్రం సిద్ధించిన తర్వాత భారతదేశ పార్లమెంటరీ పరిపాలనకు భారతదేశంలోని ప్రజలు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంగా జీవించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మెన్గా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షుడిగా రాజ్యాంగాన్ని రాసుకునుటకు 289 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అందులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కీలక భూమిక పోషించి దాదాపుగా 5, 6 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివి భారతదేశంలోని సాంఘిక భౌగోళిక ఆర్థిక విధానాలను అవకలనం చేసుకొని దాదాపుగా 5 6 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలన చేసి రెండు సంవత్సరాల 11 నెలలా 18 రోజులు కాలాన్ని వెచ్చించి లౌకిక ప్రజాస్వామ్యక గణతంత్ర భారత రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం జరిగింది నిర్మించుకున్న రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలుపరచుకొనుటకు మనకు మనమే సమర్పించుకోవడం 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి రావడం జరిగిందిప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా పేరు గడిచినటువంటి ఘనకీర్తి భారత రాజ్యాంగం దక్కుతుంది 350 ఆదికరణలు 12 షెడ్యూలతో అప్పుడు రాజ్యాంగం నిర్మాణం జరిగింది కాలానుగుణంగా రాజ్యాంగంలో శాసనాలను ఆధారం చేసుకుని సవరించడం జరిగింది అయినా భారతదేశంలో రాజ్యాంగం అమలు పరచడంలో పాలక నాయకత్వం పూర్తిగా విఫలమైందనే చెప్పాలి భారతదేశం రాజ్యాంగాన్ని ఏ సదుద్దేశంతో అయితే నిర్మించుకోవడం జరిగిందో ఆ సదుత్తేశాన్ని పక్కనపెట్టి సంక్షేమ పలాలంటూ పక్కదారి పట్టించడం కొంత నిరుత్సాహపరాల్సినటువంటి విషయంగా మనం పరిగణించాల్సినటువంటి అవసరం ఉన్నది కావున కుల మత వర్గా వర్ణ లింగ బేధాలు లేకుండా స్వేచ్ఛ సమానత్వంగా ముందుకు సాగాలంటే రాజ్యాంగమే అందుకు సరైనటువంటి మహత్యం అని భావించి రాజ్యాంగాన్ని అమలుపరచుకొనుటలో మన మందరం కూడా భారత పౌరులుగా మన బాధ్యతను నిర్వర్తించాలని దానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నిజమైన దేశభక్తిని మనం భావించాల్సిన అవసరం ఉన్నది ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి పులి వీరారెడ్డి సగిలి బాబు జాన్ బాబు ఓబులేష్. గిరి. రామ్మోహన్ చంటి అంబేద్కర్ ప్రవీణ్ సత్యం అబ్రహాము శ్యామ్ ప్రసాదు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్** : 74 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మలమడుగు పట్టణం నాగులకట్ట బుడుగజంగం వీధిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి యస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సర్కార్ 2015 నవంబర్ 19 న అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా నవంబర్ 26 ని జాతీయ రాజ్యాంగ దినోత్సవంగా ప్రకించిందనీ, అంబేద్కర్ విశిష్టతను ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలా పంచతీర్థ్ పేరుతో జన్మభూమి,శిక్షభూమి, దీక్షభూమి,మహా పరివారన్ భూమి,చైతన్య భూమిలను అభివృద్ధి చేసిందని అదే విధంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో నేడు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బుడగజంగం నాయకులు మోతే నల్లప్ప మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల పదకొండు నెలల పందెనిమిది రోజులకు పూర్తి అయ్యిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యం.యస్.పి నాయకులు సుబ్బగాల్ల నరసింహులు,యస్సీ,ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేసా గోపాల్, కందికుంట గంపయ్య,కిరణ్, శివ,శంకర్, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు



**తొండూరు మేజర్ న్యూస్** : స్థానిక తొండూరు నందు ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించడమైనది డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవంనిర్వహించడమైనది.ఈ కార్యక్రమాల్లో భాగంగాఅంబేద్కర్చిత్రపటానికిపూలమాలవేసి నమస్కరించడం అయినవి అలాగే యువత భారత రాజ్యాంగం పట్ల గౌరవ విధేయతలు మంచి నడవడిక సోదర భావం కలిగి ఉండాలని రాబోయే ఎన్నికలలో పాలకుని నిర్ణయించే అధికారం యువతకే ఉంటుందని రాజ్యాంగం అటువంటి అవకాశం కల్పించిందని మన భారత రాజ్యాంగం రచించుటకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలముపట్టిందిదేశ విదేశాలు తిరిగి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ భారత రాజ్యాంగాన్ని రచించారని నేటి యువత సమ సమాజాన్ని స్థాపించాలని వారు కోరారు.



**– బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు వై. అజయ్ బాబు**

**దువ్వూరు,మేజర్న్యూస్:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 74 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగు గంగ బంగ్లా ఆవరణంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు వై. అజయ్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ74సంవత్సరాలక్రితంభారత రాజ్యాంగాన్ని ఆమోదించారని, మేధో మధనం చేసి, నైతిక విలువలు కలిగి, ధర్మబద్ధమైన, నీతి బద్దమైన జీవన విధానాలను మార్గదర్శకాలుగా అవలంబించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేక దేశాలను పర్యటించి అక్కడి విధివిధానాలతో భారత దేశంలో ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని, హక్కులను రూపొందించి ప్రజలు బాధ్యత నిర్వర్తించేలా రాజ్యాంగబద్ధమైనఅంశాలనుదేశానికిఅందించారని, అట్టి మహానుభావునికితాముఘనంగా నివాళులర్పి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోకోకటంచెన్నప్ప,జె.బాబు,పి.అంద్రు ,బుజ్జి, అనంద్,మధు,మహమ్మద్ రఫీ,తదితరులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు మేజర్న్యూస్** : రాజ్యాంగం అమలు దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మానియేల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించిందన్నారు. 1950 జనవరి 26వ తేదీ నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య,చిన్న ఓబన్న, కిరణ్ పాల్గొన్నారు.



# చంద్ర బాబు సీఎం కావాలంటూ కసుమూరులో ప్రత్యేక ప్రార్థనలు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావాలని తెలుగు యువత కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు జహంగీర్ భాష ఆదివారం కసుమూరు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా జహంగీర్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలోని అరాచక వైసిపి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ లో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డాడని అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్ లో ఉంచడం జరిగిందని అయితే ఎలా సుదీర్ఘ రాజకీయ జీవితం లో 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన ఆయనపై అవినీతి మచ్చ లేదని వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా ఆయనపై అవినీతి ముద్ర వేసేందుకు శతవిధాల ప్రయత్నం చేసి ఆయనపై అనవ సరంగా కేసు పెట్టారన్నారు ఆ సమయంలో న్యాయం గెల వాలనిచంద్రబాబు బయటికి రావా లని కోరుకుంటూ కస్మూర్ మస్తాన్ వల్లి స్వామికి ముక్కుకోవడం జరిగిందని బెయిల్ పై విడుదల అయి వచ్చిన తర్వాత తర్వాత ఆదివారం నాడు కసుమూరు కు వెళ్లి ముక్కు తీర్చుకోవడం జరిగిందని తెలిపారు అలాగే ఆయన మరోసారి 2024 ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని బద్వేల్ నియోజకవర్గంలో ఎక్స్ ఎమ్మెల్యే విజయమ్మ మేడం రితీష్ రెడ్డి నాయ కత్వంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అఖండమైన మెజార్టీతో గెలవాలని మస్తాన్వలి బాబాకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించినట్లు తెలిపారు ఈకార్యక్ర మంలో, కంభం శివానందరెడ్డి, ముస్తఫా ,రఫీ. సత్తార్. రఫీ. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకర ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** రోగులకు ఎల్లవేళలా అందుబాటులో రామస్ శ్రీకర మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్యుల సహకారంతో, ది ఇండియా సిమెంట్ లిమిటెడ్ చిలమకూరు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని రామస్ శ్రీకర హాస్పిటల్ అధినేత ఊపిరితిత్తుల వైద్య నిపుణులు రామాం జనేయ రెడ్డి, ఐసిఎల్ ప్లాంట్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ పి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం చిలమకూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది పేద ప్రజలు అనారోగ్యాలతో సతమతమవుతున్నారని, అలాంటి పేద రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఐ సి ఎల్ కంపెనీ, రామస్ శ్రీకర హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిలమకూరు గ్రామ ప్రజలే కాకుండా పరిసర ప్రాంత ప్రజలు కూడా దాదాపు 300 మందికి పైగా రోగులు వైద్య శిబిరంలో పాల్గొనడం గర్వించదగ్గ విషయం అన్నారు. శ్రీకర హాస్పిటల్ రోగులకు 24 గంటలు వైద్యం అందించేందుకు వైద్య బృందం అందుబాటులో ఉంటుందని వారు స్పష్టం చేశారు. శ్రీకర హాస్పిటల్ లో ఊపిరి తిత్తులు, ఎముకలు, దంత వైద్యం, న్యూరాలజీ, గైనిక్ జనరల్ మెడిసిన్ సదుపాయాలు అందు బాటులో కలవని వారన్నారు. రోగులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యం పొంది ఆయురారోగ్యాలతో, సుఖ సంతో షాలతో కలసిమెలసి జీవించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోశ్రీకర హాస్పిటల్ వైద్యులు దీప్తి ప్రియాంక, విశ్వేశ్వర రెడ్డి, శైలేంద్ర రెడ్డి, మహమ్మద్ అలీ, ఐసిఎల్ వైద్యులు భారతి, శ్రీకర హాస్పిటల్ మేనేజర్ డీ సీ ఎన్ బాబు, ఐ సి ఎల్ సిబ్బంది శ్రీనివాసరావు, ప్రకాష్ రావు, మధుసూదన్ రెడ్డి,థామస్,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేదల అభివృద్ధి వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం 9వ వార్డులో వైకాపా నాయకుడు రవి ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావా లంటే" కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి సంబంధించిన వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వైకాపా నాయ కులు మాట్లాడుతూ పార్టీలకు కుల మతాలు వర్గాలకుఅతీతంగాఅర్హులందరికీ సంక్షేమ పథకా లు వర్తింపచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి మరియు ఎంపీ అవినాష్ రెడ్డికి మద్దతుగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కన్వర్ రాజా ,సురేష్‌నాయుడు, బాబ్జి, మహమ్మద్, అనిషా ఇతర వైకాపా నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మానవత ఆత్మీయ సహకారం అభినందనీయం




మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 11000 రూపాయలు ఆర్థిక సాయం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని మానవత స్వచ్ఛంద సంస్థ చేస్తున్నటువంటి సహాయ సహకారాలు మానవత ఆత్మీయ సహకారం అభినందనీయమని పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నంబూరి సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దీనబంధు ఆశ్రమానికి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మరియు డిగ్రీ చదువుతున్న పేద విద్యార్థిని సాయి దీపికకు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్ డి ఈఈ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంస్థ ఉద్దేశాలుసంస్థకార్యక్రమాలు చేపడుతున్నటు వంటి పలు సేవ కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరిలోనూ సేవా తత్వం అలవర్చుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని అన్నారు. అనంతరం మానవత స్వచ్ఛందసంస్థ సభ్యులకు జయరాం అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జి చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, రాఘవరెడ్డి, జయరాం, జి నారాయణరెడ్డి, బివి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# ఉద్యానవన పంటలపై అవగాహన సదస్సు




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండల పరిధిలోని రైతాం గానికి పై అవగాహన సదస్సులో భాగంగా సమగ్ర పోషకాల గురించి ఏరిస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతాంగానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైంటిస్ట్ శ్రీనివాస్ రెడ్డి ఏవో శివకుమార్ రెడ్డి బనానా రీసెర్చ్ స్టేషన్ హెడ్ నాగేంద్ర రెడ్డి, ఏ రిస్ కంపెనీ ఆర్ ఎం ఏ సురేష్ కుమార్, కడప సేల్స్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో చీని బత్తాయి మరియు అరటి తోటలపై సూక్ష్మ పోషకాల లోపాల గురించి రైతాంగానికి వివరించేటువంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ రీస్ కంపెనీ ప్రతినిధులు సింహాద్రిపురం మండల రైతాంగం వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు



# బిజెపి మండల విస్తృత స్థాయి సమావేశంలో సాయి లోకేష్



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** పట్టణం లో స్థానిక జనతా పార్టీ కార్యాల యంలో ఆదివారం మండల విస్తృతస్థాయి సమావేశం మండల కన్వీనర్ జోగినిసుబ్బారావుఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే అసెంబ్లీ కొకన్వీనర్ గాజుల శ్రీనివాసులు , విశిష్ట భారత్ సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ ఆదినారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా బలపరచాలని , బూత్ కమిటీలు పూర్తిస్థాయిలో వేయాలని, అలాగే విశిష్ట భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ,కార్యకర్తలకు సాయి లోకేష్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జయప్రకాష్ వర్మ , మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు , మాజీ స్టేట్ ఆర్టికల్చర్ కన్వీనర్ తోట శ్రీనివాసులు, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయ కులు బత్తలసుబ్రహ్మణ్యం,ఊటుకూరిచలపతి,నాగినేని బాలసుబ్రమణ్యం ,సుబ్ర హ్మణ్యం రాజు,బొక్కసం మహేష్ , గౌరీ కుమార్ , తోట లక్ష్మీనారా యణ , కుంభకోణంసాయిఆచారి,దాసరి చంద్ర ,తోటచంద్రశేఖర్,గడికోట సోమ, శే ఖర్,దినేష్,రాముయాదవ్,వెంకటరామరాజు,స్వామి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** సెలవు దినాలలో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞాన వంతులై అభివృద్ధి బాటలో పయనించాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, జె.వి.వి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి పిలుపునిచ్చారు. ఆదివారం గ్రంథాలయ అధికారి అఫ్రిది ఆధ్వర్యంలో గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థులకు కథలు, వేమన పద్యాల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన రెడ్డికొట్టాల విద్యార్థులు రషీద, హసీన, స్వర్ణ అను విద్యార్థినులకు బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా ఖాసీం వల్లి మాట్లాడుతూ పుస్తకపఠనం తోనే విద్యా ర్థులు గొప్ప వారవుతారన్నారు. సెలవు రోజులలో విద్యార్థులు గ్రంథా లయానికి వచ్చి పుస్తకపఠనం అలవరచుకొని భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు రంగ నాయకులు, పీర్ బాషా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# చిట్వేలిలో ఘనంగా ఎన్సిసి దినోత్సవం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో75వఎన్సిసి దినోత్సవాన్ని ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్సిసి ప్రపంచంలో ఉండే యూత్ ఆర్గనైజేషన్ లో ఎన్సిసి అతిపెద్ద యూత్ వింగ్ అని దీనిలో చేరి క్రమశిక్షణ ,ఐకమత్యం ,నాయకత్వం, ఆయుధ శిక్షణ మొదలగు వాటిపై శిక్షణ తీసుకొని నిస్వార్థ సేవ ను భారతమాతకు అందించాలని ఎన్సిసి విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. ఈ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఎన్సిసి బోర్డు లను, ఆవరణములో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్సిసి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, చంద్రయ్య, దుర్గరాజు, గాయత్రి, కళావతి , జై చంద్ర, పూర్వ ఎన్సిసి విద్యార్థులు నవీన్. లక్ష్మీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి ఈ దినోత్సవసందర్భంగా ప్రసంగించారు. ఎన్సిసి లో మెరిట్ సాధించిన విద్యార్థులు పసుపుల యజ్ఞదర్, శరత్ కుమార్ లను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సీనియర్ , జూనియర్ విద్యార్థులు , వాచ్ మెన్ వెంకట్ రెడ్డి, ఆజాద్ మొదలగు వారు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# చట్టాలకు మూలం ..రాజ్యాంగం

**కడప మేజర్‌న్యూస్** : అన్ని చట్టాలకు మూలం రాజ్యాంగానికి లోబడి ఉండాలి.దేశంలో అన్ని పండుగల మాదిరే రాజ్యాంగ దినోత్సవం కూడా అతి పెద్ద పండగ అనిఅభ్యుదయ చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు చీపాటి రాజేరశ్వరరావు పేర్కొన్నారు..రాజ్యాంగం మన పవిత్ర గ్రంథం అని, దీనిని కాపాడుకోవాలని పేర్కొన్నారు.రాజ్యాంగం సామాన్యునికి రక్షణ కవచం అన్నారు. అభ్యుదయ చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి నాగిపోగు ఒబయ్య మాటలాడుతూ సమాజంలో అసమానతలను తగ్గించాలంటే రాజ్యాంగం అవసరం అని పేర్కొన్నారు, అంబెడ్కర్ మిషన్ అధ్యక్షుడు బండి ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ మహాసయుని పుణ్యమా అని మనకు గొప్ప రాజ్యాంగం లభించిందని,దానిని గౌరవించి కాపాడుకోవాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఖలీం తదితరులు పాల్గొన్నారు....



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వరరావు

# జెకెడి కుంపు కరాటీ ఛాంపియన్ షిప్‌ను అందజేసిన ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** శుక్ర, శనివారాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ జెకెడి కుంపు కరాటే ఛాంపియన్ షీప్ 2023 పోటీలు జార్జి క్లబ్ లో పోటీలు జరిగాయి.ఈ విజేతలకు తన చేతులు మీదుగా బహుమతుల ప్రధానం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని. ఆత్మరక్షణ, దేహదారుఢ్యం, మానసిక వికాసం కొరకు యువత విద్యార్థులు ఇలాంటి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని,విద్యతో పాటు క్రీడలు, వ్యాయామం వైపు అడుగులు వేస్తూ చక్కటి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. కుంగ్-ఫు మాస్టర్ సోహెల్, కుంగ్-ఫు విద్యార్థులువారితల్లిదండ్రులు,పలువురు ఔత్సాహిక క్రీడాకారులు పాల్గొన్నారు.




# గంగమ్మ తల్లికి కార్తీక మాస పూజలు

ప్రత్యేక పూజల్లో సూర్య డెవలపర్స్ అధినేత సురేంద్రనాథ్..



**కడప మేజర్‌న్యూస్ :** ఎంతో ప్రసిద్ధిగాంచిన చింతకొమ్మదిన్నె మండలంలో వెలిసి ఉన్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో ఆదివారం కార్తీక మాస పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్తీకమాసంలో గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ కలగాలని పార్థించారు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి ఈ పూజా కార్యక్రమంలో కడప తిరుమల డిపో అధినేత కంచి గోపికృష్ణ సూర్య డెవలపర్స్అధినేత సురేంద్రనాథ్ (సూరి) పాల్గొన్నారు. అమ్మవారికి వస్త్రాలతో పాటు పూలమాలలు అందించారు ఈ కార్యక్రమంలో సాయి యువజన సేవా సంఘంసభ్యులు కృష్ణారెడ్డి మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దేవస్థానం ఈవో సురేష్ రెడ్డి శివ శంకర్ రెడ్డి, వల్లి భాష మాధవ రెడ్డి అశోక్ కుమార్ పాల్గొన్నారు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం బురకాయలకోట బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2003 - 04 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత గురుకుల పాఠశాలలో కలుసుకున్నారు. తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకునేందుకు సుదీర్ఘ ప్రాంతాల నుండి ఉదయం 10 గంటలకే చేరుకున్నారు. చిన్ననాటి చిలిపి పనులను నెమరువేసుకున్నారు.పాఠశాలలో పాఠాలు నేర్పించిన గురువులు అపూర్వ, ఆదినారాయణ, రాధాకళందర్, ప్రభాకర్ రెడ్డి లను పూలమాలలు దుశాలువతో సత్కరించారు. అదేవిధంగా పాఠశాల హాస్టల్ లో వంటమనుషులుగాపనిచేసిన బాలాజీ, రమణప్పలను పూలమాలతో సత్కరించారు. పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఎలా ఉన్నావు, ఏం చేస్తున్నావు, పిల్లలెంత మంది, వాళ్లు ఏంచదువుతున్నారుఅంటూఒకరినొకరు ఆప్యాయంగాపలకరించుకున్నారు.కష్టసుఖా లను చర్చించుకున్నారు. ఉదయం నుండి సాయం కాలం వరకు పాఠశాలలోచదువుకున్నరోజుల గురించి ఒకరినొకరు గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలోపూర్వపువిద్యార్థులుఉషా,ఎం. సుగుణ, లక్ష్మీదేవి,పి.సుగుణ,కృష్ణవేణి,కల్పన,పారేసమ్మ, అరుణ,కవిత, సునీత,గౌరీ, యు. లక్ష్మీదేవి పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు

# కడప ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడుగా మోతుపూరి లక్ష్మీనారాయణ

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** కడప ఉమ్మడి జిల్లాల సర్పంచ్ ల సంఘం కమిటీ అధ్యక్షుడు గా అన్నమయ్య జిల్లా కొనంపేట సర్పంచ్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యలమంచిలి రాజేంద్ర ప్రసాద్ ప్రకటించారు.ఆదివారం తిరుపతిలో కోలా రెసిడెన్సీ లో జరిగిన రాష్ట్ర సర్పంచ్ ల సంఘం సమావేశం లో ఆయన ఈ విషయం వెల్లడించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు గా నన్ను ఎన్నుకున్నందుకు రాష్ట్ర సర్పంచుల సంఘ అధ్యక్యులు వై. రాజేంద్ర ప్రసాద్ కు రాయచోటి టిడిపి ఇంచార్జి లక్కిరెడ్డిపల్లి మాజి ఎమ్మెల్యే అర్. రమేశ్ కుమార్ రెడ్డికి కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ ఉమ్మడి కడప జిల్లా లోని సర్పంచ్ లకు ఆయన కృత్ఞతలు తెలిపారు. సర్పంచ్ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ ల కోసం నిధులు,విధులు, అధికారాలు వారి హక్కుల కోసం తనవంతుకృషిచేస్తననిపేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్లు ల సంఘం ఛాంబర్ ఉపాద్యక్యులు మునిరెడ్డి,అన్నమయ్య జిల్లా లో ఈ పూలుకుంట సర్పంచ్ పార్థసారథి రెడ్డీ , పెమ్మడపల్లి సర్పంచ్ వాసు, పాల్గొన్నారు.



## జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** "జెండర్ బేస్డ్ వైలెన్స్" కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయి అవగాహన మరియు ప్రచార ఉద్యమంలో భాగంగా చిన్నమండెం మండలంలోని స్వయం సహాయ సంఘాలు కస్తూరిబా స్కూల్ పిల్లలు టీచర్స్ సంయుక్తంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. 1. మహిళలపై జరుగుతున్న హింస ,అత్యాచారాలు 2.లింగవివక్ష 3.ఇతర సామాజిక సమస్యలపై అవగాహన 4.మహిళా విద్య 5.బాల్య వివాహాల నిరోధించడం 6.మహిళా ఆరోగ్యం మరియు పోషణ కార్యక్రమాల గురించి మహిళలకు వివరించడం జరిగింది. ర్యాలీలో వివిధ స్లొగన్స్ నినాదాలు చేస్తూ జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## నేడు అతిరాలలో శివ పార్వత్తుల కళ్యాణంకి ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే, మేడా

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం హత్యరాల శ్రీ త్రేత్రేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా స్వామి వారికి రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ త్రేత్రేశ్వర స్వామి కళ్యాణం జరుగనుంది.కావున భక్తులు అందరు పాల్గని స్వామి వారి అనుగ్రహం పొందాలని తెలిపారు

## బహుద నదిలో పడి వ్యక్తి మృతి



**కె.విపల్లి మేజర్‌న్యూస్:** కె.వి పల్లి మండలంతిమ్మాపురంగ్రామ పంచాయతీ వడ్డీపల్లికి చెందిన పూజారి సురేంద్ర50పొలంవద్దకు వెల్లి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. గ్రామస్తులు కె.వి పల్లి పోలీసులకు సమాచారం అందించారు ఎస్సై బాలకృష్ణ సంఘటన స్థలానికి వెల్లి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రజలమైన మనం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న, భారత జాతి ముద్దుబిడ్డ,బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం కు జమ్మలమడుగు కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు, జమ్మలమడుగు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ మంచాల పుష్ప రాజు అధ్యక్షతన పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూఆయనరాసినరాజ్యాంగంగుర్తుకు చేసారు. డా:బి.ఆర్. అంబేద్కర్ సహా 8 మంది సభ్యులతో కూడిన రాజ్యంగ రచనాసంఘం/ ముసాయిదా కమిటీ.. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక హక్కులను, అవకాశాలను, స్వేచ్ఛను, సమానత్వాన్ని మరియు సౌభ్రాతృత్వాన్ని/ సోదరభావాన్ని భారత దేశ ప్రజలకు రాజ్యాంగం ద్వారా అందించడం జరిగింది.మన రాజ్యాంగం ను కాపాడుకోవడం, పరిరక్షించుకోడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం, గురుతర బాధ్యత ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మంచాల పుష్పరాజు, జమ్మలమడుగు టౌన్ ప్రెసిడెంట్ పాదముతం రాజేష్ ,మైలవరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుపాకుల మహేష్ నాయుడు పెద్దముడియం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి జమ్మలమడుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కమటం సంజయ్,బీసీ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,జమ్మలమడుగు మండల కార్మికసంఘంఅధ్యక్షుడుమెరుగుసుబ్బరాయుడు డింపు, పుష్పరాజు, క్రిష్టఫర్‌తదితరులు పాల్గొని ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు.

### జయ జయ సాయి జాతీయ సేవా పురస్కారము అందుకున్న

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మిద్దెల గ్రామానికి చెందిన సంఘ సేవకుడు నారాయణ రెడ్డికి జయ జయ సాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు పూసపాటి బాలాజీ వారి ధర్మపత్ని పూసపాటి అన్నపూర్ణమ్మ కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జయ జయ సాయి జాతీయ ఉత్తమ సేవా పురస్కారములు అందిస్తారు. ఈ సంవత్సరం కూడా అదేవిధంగా స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి వారికి జయ జయ సాయి జాతీయస్థాయి ఉత్తమ సేవా పురస్కారాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆపద్బాంధవ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మధుసూదన్ రావు, నవతరం పార్టీ వ్యవస్థాపకులు రావు సుబ్రహ్మణ్యం, నేటి అమరావతి పేపర్ చీఫ్ ఎడిటర్ ఎం సి హెచ్ సుబ్బారెడ్డి, డాక్టర్ షేక్ సమీరా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో సంఘసేవ అనేది అత్యంత విలువైనటువంటిది అని అన్నారు. అలాగే ఆధ్యాత్మికంగా స్వచ్ఛంద సేవకులు ముందుండాలని కోరారు. ఏదో ఒక రకంగా వెణుకబాటు తనంగా ఉన్నటువంటి వ్యక్తులను గుర్తించి ముందుకు తీసుకెళ్తూ వారికి ఆకలి అనేది కనపడకుండా భోజన సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ ఉండాలన్నారు. స్వచ్ఛందంగా ఆశ్రమాలు ఏర్పాటు చేసి సేవ చేసేటువంటి వారందరి కూడా పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలి పారు. జయ జయ సాయి



వ్యవస్థాపకులు పూసపాటి బాలాజీ మాట్లాడుతూ బి యస్ నారాయణరెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘసేవకులు చేస్తున్నటువంటి సేవలు చాలా అభినందించదగ్గ విషయమన్నారు. స్వచ్ఛందంగా అనాధశవాలకుఅంత్యక్రియలు నిర్వహించడం పండు ముసలి వారిని ఎక్కడైనా వృద్ధాశ్రమాలలో చేర్పించడం చదువుకు నేటువంటి వారికి ప్రజల ఆర్థిక సహాయం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు వారికి అవసరమైన విద్యా సామాగ్రి అందించడం చాలా గొప్ప విషయ మన్నారు. బియస్ నారాయణరెడ్డి లాంటి వ్యక్తికి మేము సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. అట్లాగే ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున చేస్తున్నటువంటి పలు సేవలను గుర్తించి కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పిలిచి సత్కరించి వేద పండితులచే ఆశీర్వదించినందుకు జయ జయ సాయి ట్రస్టు వ్యవస్థాపకులైన పూసపాటి బాలాజీ ధర్మపత్ని అన్నపూర్ణమ్మ కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున మరియు వ్యక్తిగతంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు అందరికీ మన్యం శివ సత్యనారాయణ భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 40 మంది పైగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పాల్గొన్నారు అలాగే సామాజిక కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## తిరుపతి వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చేయని మోడీ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్ర విభజన తర్వాత ఎన్నికలలో తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రత్యేక హోదా,కడప ఉక్కును ఇస్తామన్న నరేంద్ర మోడీ,అమిత్ షా లు అని డివైఎఫ్ఐ కార్యదర్శి వీరనాల.శివకుమార్ తెలిపారు.ఆదివారం స్థానిక ఎన్జీఓ కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి సాక్షిగా బిజెపి అధికారం లోకి వస్తె ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని,కడప ఉక్కు తెస్తామని చెప్పి హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ ఇప్పటివరకు ఎందుకు ఆ హామీ అమలుకు



సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

నోచుకోలేదు చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అన్నారు.తిరుపతి వెంకన్న సాక్షిగా,నెల్లూరు సభలో హామీ ఇచ్చి అమలు లేదు మళ్ళీ ఇప్పుడు తిరుపతికి రావడం ఇక్కడి ప్రజలను మరో మారు మోసం చేయడమే అన్నారు.వచ్చిన ప్రతిసారి ఏపీ ప్రజలకు టోపీ పెట్టి పోతున్నారు అన్నారు..కర్నూల్ లో బిజెపి రాయలసీమ డిక్లరేషన్ ఏమైంది అన్నారు. కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ ప్రాంతం విముక్తి కడప ఉక్కు పరిశ్రమ అన్నారు.అంత ఉక్కు పరిశ్రమ పై కేంద్రం శీతకన్ను వేసింది అన్నారు.ఎదిరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వద్ద మెడలు వంచి స్వప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్ ను తాకట్టు పెడుతుంది అన్నారు. తక్షణం నరేంద్ర మోడీ, ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం నైతిక భాధ్యతగా ప్రజలకు క్షమాపణ చెప్పాలి అన్నారు.సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్,నాయకులు మహేష్ పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల శిల్పారామంలో ఆదివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో బాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులుశ్రీ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జనపదం మరియు వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.అదివో అల్లదివో శ్రీహరి వాసము, ఓం మహాప్రాణ దీపం,గంధసిరి వనమాలి,ఒక పారు ముగ్గురు దేవదాసులు,దండ కడియాల్, ఆ లింగ్ లింగ్ లింగ్ లింగిడి లింగ్డి కింద జంగిడి తదితర పాటలకున్రృత్యప్రదర్శనలుఎంతగానోఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సూర్య కుమార్, పరిపాలనా అధికారి సుధాకర్, మా ఊరి సిన్మా హీరో పులివెందుల మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ దేశాలుకు భారత రాజ్యాంగం ఆదర్శం ప్రజాసంఘాలఐక్యవేదిక

### రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే దేశభక్తికి నిదర్శనం యంఆర్ పియస్ కో కన్వనర్ రామాంజనేయులు

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** రాయచోటి తాసిల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీ కి ఆదివారం పూలమాలవేసి ఆయన గొప్పతనాన్ని కీర్తిని 74వభారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రజా సంఘాలు.ప్రపంచ దేశాలుకు భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్దేశకత్వంలో 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగం ఆమోదించడమైనది.దేశాభివృద్ధిలో రాజ్యాంగమే కీలకపాత్రపోషించిందని, భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా రాజ్యాంగం నిలిచిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు,విధులను కూడా అనుసరిస్తూ జీవించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని, రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని,భావితరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని తెరలిపి రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే దేశభక్తికి నిదర్శనం అది అందరి బాధ్యత అన్నారు. కానీ ఈనీచ రాజకీయాలతో భారత రాజ్యాంగం నేటికి సరిగా అమలు కాలేదని



రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న విషయాన్ని ప్రజలందరు గుర్తించాలన్నారు పాలకులకు రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే అంటరానితనాన్ని అస్పృశ్యతను కులమ తాలను రూపుమాపాలన్నారు అన్ని వర్గాల వారికి సమాన హక్కులుకల్పించాలన్నారు నేటి రాజకీయ నాయకులు అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కుతూ బడుగు బలహీన వర్గాల వాళ్ళను అన్ని రంగాలలో అణచి వేస్తున్నారని వారు దుయ్యబట్టారు రాజ్యాం గాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత భారతప్రజా నీకంపై ఉందనివారన్నారుబాబాసాహెబ్అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చుటలో యువత ముందుండాలని వారుపిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ రామాంజనేయులు భారతీయ అంబేద్కర్ సేన ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య బీసీ నాయకులు కృష్ణయ్య ఎంఆర్పిఎస్ నాయకులు లక్ష్మయ్య సురేష్ రెడ్డయ్య శ్రీనివాసులు జర్నలిస్టు సునీల్ ఈశ్వరయ్యబాస్‌నాయకులు రమేష్ మాల మహానాడు నాయకులు పామయ్య రామకృష్ణ మరియు పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



### రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేసిన ప్రజాసంఘాల నాయకులు

**బద్వేలు మేజర్ న్యూస్:** రాజ్యాంగదినోత్సవం,భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును పురస్కరించుకొని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయ ఆవరణలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి పూల మాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ కన్వీనర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ 1950 నవంబరు 26వ తేదీ 1947 సం,,లో కేంద్ర ప్రావెన్షియల్ అసెంబ్లీ, కాన్స్టిట్యూట్ అసెంబ్లీ ని ఎన్నుకున్నారని,ఈ రాజ్యాంగ రచన కమిటీలో 299 మంది సభ్యులున్నారు.ఈ కమిటీ రాజ్యాంగాన్ని రాయడం కోసం పనిని సులభతరం చేయడం కోసం 22 కమిటీల్ని ఏర్పాటు చేసింది.22 కమిటీలలో అతి ముఖ్యమైన కమిటీలు ఎనిమిది అందులో ఆదేశిక సూత్రాలు,ప్రాథమిక హక్కులు, మొదలైనవి కాన్స్టిట్యూటెంట్ అసెంబ్లీలో ఉన్న వారంతా అసాధారణ మేధావులే డా''బాబు రాజేంద్రప్రసాద్,మైసూర్ దివానగా పనిచేసిన మాధవరావు, కెఎం మున్షీ,గోపీ నాథ్ బార్దోలే, గోపాలస్వామి అయ్యం గార్,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఆంధ్రప్రదేశ్ నుండి కళా వెంకట్రావు, దుర్గాబాయి దేశ ముఖ్ మొదలయిన వారున్నారు.ఈకమిటీలలో ఉన్న 8కమిటీలలోఅతి ముఖ్యమైన డ్రాఫ్టింగ్ కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ గా ఉన్నారు. ఏడుగురిలో ఒకరు విదేశాలకు వెళ్లిపోయారు,ఒకరు చనిపోయారు, ఒకరు సిక్ అయ్యారు.ఆచరణలో అంబేద్కర్ గారు ఒక్కరే రాజ్యాంగాన్ని రచించారు. ఇందుకోసం బ్రిటిష్ రాజ్యాంగం ఫ్రాన్స్, కెనడా, అమెరికా, రష్యా మొదలైన రాజ్యాంగాల అన్నింటిని ఆయన అహెూరాత్రులు అధ్యయనం చేశారు.ఆ రోజుల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్ లు అందుబాటులో లేవన్నది గమనంలోఉండాలి.ఆయనరాసిన రాజ్యాంగాన్ని కాన్స్ట్యూషనల్ అసెంబ్లీ ముందు ఉంచారు.సభ్యులు లేవనెత్తిన సందేహాలు, సూచ నలు,ప్రశ్నలు అన్నింటికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాధానం ఇచ్చారు.ఆ విధంగా భారత రాజ్యాం గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని వివరించారు. రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ ఆ రోజునే తీవ్రంగా వ్యతిరేకిం చింది. భారత రాజ్యాంగాన్ని ఆమోదించే ప్రశ్నే లేదని, మనుస్మృతి నేఅంగీ కరిస్తామని ప్రకటిం చారు.అలా ప్రకటించిన వారే ఈరోజు అధికారంలో ఉన్నారు. భారత స్వాతంత్రనం తరం ఈదేశం పురోగమించడానికి కులాలు, జాతులు, ప్రాం తాలుగా ఉన్న ఈ దేశం ఐక్యంగా ఉండడానికి భారతరాజ్యాంగం ఉపయోగ పడింది.ఈ రాజ్యాంగం లేకపోతే ఈ దేశం సమై క్యంగా ఉండదని,ఈ రాజ్యాం గాన్ని మౌలికంగానే మార్చివేయాలని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి నీ ప్రవేశ పెట్టాలని ఆర్ఎస్ఎస్ వాదిస్తున్నదని,భారత రాజ్యాంగ దినోత్సవం రోజునమనం ప్రతిజ్ఞ చేశారు.ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.తద్వారా మాత్రమే, ప్రజల ప్రాథమిక హక్కులు,నిలబడ తాయి.భారత దేశాన్ని ఐక్యంగా కాపాడుకోగలం.అందుకనిరాజ్యాంగాన్ని వ్యతిరేకించే ఆర్ఎస్ఎస్ బిజెపిలను అధికారం నుంచి దూరం చేయడమే మనకర్తవ్యం అనివారు పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో డివైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు ముడియంచిన్ని,సిఐటియుజిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర బాబు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షకార్యదర్శులుఎస్.కె మస్తాన్ షరీఫ్, గంగనపల్లె నాగార్జున,పట్టణనాయకులు ఓబులరెడ్డి, రామకృష్ణ, ఇమ్మానుయేలు, కెవిపిఎస్నాయకులురాయప్ప, రాజ గోపాల్, ఓబయ్య, సిఐటి యు పట్టణ నాయకులు బాబయ్యపాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం ఈ గొప్ప రాజ్యాంగం ఆమోదం పొంది నేటికీ 74ఏళ్లు పూర్తైన సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గం ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సుంకేసుల ఐజయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన భూపేష్ రెడ్డి ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు,నవనీశ్వర్ రెడ్డి, నెల్సన్ కుమార్, జయచంద్ర, ఫిలిప్, మద్దిలేటి, కొండయ్య,దస్తగిరి, మునిస్వామి, రసూల్ నాయక్, ఆలీ, చెన్నయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మంగళవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

### ప్రముఖ ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా.ప్రమోద



**కడప సిటీ మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు, లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ వై. ప్రమోద రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ప్రతి మంగళవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.రాయలసీమకు చెందిన ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలు తమ వద్ద ఉన్నాయన్నారు.అనతి కాలంలోనే ఎందరికో సంతానం ప్రాప్తిని కల్పించామని తెలిపారు. కార్పొరేట్ వైద్యాన్ని సామాన్యులకు సైతం చేరువ చేసేందుకు వీలుగా ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమని, దంపతులకు కౌన్సిలింగ్ కూడా ఇస్తామన్నారు. అలాగే మహిళలకు బేస్ లైన్ స్కానింగ్, పురుషులకు సెమెన్ అనాలసిస్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు.శిబిరానికిరాదలచినవారు 799562 9110అనేసెల్‌నెంబర్‌సంప్రదించాలనిడాక్టర్ కోరారు

# ఉపాధ్యాయులపై వేధింపులు ఆపరా...?

### ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ నిలదీత



**బద్వేలు మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులను నిరంతరం ఏదో ఒక రకంగా వేధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖాధికారుల వైఖరి కొనసాతున్నదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ ఆరోపించారు.ఆదివారం సాయంత్రం బద్వేల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈసందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులను వేధించడమే లక్ష్యంగా పాలన సాగుతున్నదని ఆరోపించారు.మెరుగైన పిఆర్సీ సాధన కోసం, సిపిఎస్ రద్దు కోసం గతంలో ఉపాధ్యాయులు ఉద్యమించారనే కక్షతో ఉపాధ్యాయులను వేధించడం నిత్య కృత్యమైందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పాఠశాలల పర్యవేక్షణ పేరుతో అధికారులు నిరంతరం ఉపాధ్యాయులను వేధిస్తూ తీవ్ర ఒత్తిడిలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు పాఠశాలల పర్యవేక్షణకు తాము వ్యతిరేకం కాదని, అయితే పర్యవేక్షణ పేరుతో ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధించడానికి వ్యతిరేకమన్నారు. పాఠశాలల పర్యవేక్షణ అనేది విద్యాభివృద్ధికి దోహద పడేదిగా ఉండాలే తప్ప ఉపాధ్యాయులపై కక్ష సాధింపులకు పాల్పడటం కోసమే అన్నట్లుగా ఉండకూడదన్నారు. పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గత కొంతకాలంగా పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తనిఖీల సందర్భంగా కనిపించే చిన్న చిన్న లోపాలను స్నేహపూరిత వాతావరణంలో సలహాలు ఇచ్చి చక్కదిద్దాలే తప్ప, చిన్నచిన్న కారణాలకు ఇంక్రిమెంట్లు కట్ చేయటం, సస్పెన్షన్లకు పాల్పడటం తగదన్నారు. పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలను తనిఖీ చేస్తూ జిల్లాస్థాయి అధికారులపై, ఉపాధ్యాయులపై విజృంభిస్తున్నారని,దీంతో జిల్లావిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు పాఠశాలను తనిఖీలు చేస్తూ చిన్నచిన్న కారణాలను సాకుగా చూపి ఉపాధ్యాయులకు చార్జి మెమోలు, షోకాజ్ నోటీసులు జారీ చేసి వేధిస్తున్నారన్నారు. విద్యార్థులు నోట్ బుక్స్ రాయలేదని,వర్క్ బుక్స్ పూర్తి చేయలేదని, ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేయలేదని పేర్కొంటూ ఒక వారంలోపే ఒంగోలు జిల్లాలో 148 మందికి,నెల్లూరు జిల్లాలో 54 మందికి, గుంటూరు జిల్లాలో 30 మందికి చార్జి మెమోలు,షోకాజు నోటీసులు జారీ చేశారన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు పట్టించుకోకుండా ఉపాధ్యాయులపై కక్ష సాధింపులకు పాల్పడటం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. చివరకు నోట్ బుక్ పరిశీలన సందర్భంగా ఉపాధ్యాయుడు చేసిన సంతకం కింద తేదీ వేయలేదని నోటీసులు జారీ చేస్తున్నారంటే ఉపాధ్యాయుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపులు ఏ పాటివో అర్థం చేసుకోవచ్చన్నారు. జిల్లాస్థాయి అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఉపాధ్యాయులపై ఆరోపణలు చేస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు.తాము మాత్రమే విధులు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించేందుకు అధికారులు ప్రవర్తించడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తాము బోధించిన పాఠ్యాంశాలపై, పరిశీలించిన నోట్ పుస్తకాలపై స్వీయ ధ్రువీకరణ ఇవ్వాలని నెల్లూరు జిల్లా డీఈవో ఆదేశించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. పాఠ్యాంశాలను బోధించడం, నోట్ పుస్తకాలను పరిశీలించడం, పరీక్షలు నిర్వహించడం ఉపాధ్యాయ వృత్తిలో భాగమేనన్నారు.ఈ విషయాలపై స్వీయ ధ్రువీకరణ ఇచ్చే సత్తా తమకున్నదని,ప్రజలకు, ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం చేస్తున్న కృషి పై అధికారులు కూడా స్వీయ ధృవీకరణ ఇవ్వగలరా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయులను వేధించడం మానుకొని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. అలాకాకుండా ఉపాధ్యాయులను వేధించడమేలక్ష్యంగాకొనసాగితే ఈప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు ఉన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పేదలందరికీ ఉచిత విద్య వైద్యం న్యాయం అందించాలని కోరుకున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేసి పేదలకు సహాయం చేయవలసిందిగా కోరుకుంటూ నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, అఖిల భారత మానవ హక్కుల సంఘం సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు.పోరుమామిళ్ల టౌన్ బీట్ ఆఫీసర్ ఫారెస్ట్ పీ కరుణాకర్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఉపాధ్యక్షులు ములపాటి ప్రకాశం, వ్యవసాయ కార్మికసంఘండివిజన్‌అధ్యక్షులుఎన్‌వీరయ్య, తిరువీధి జయరాములు టీచర,రాజేష్ ,అంజి ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎల్ మల్లికార్జున, సిద్దయ్య టీచర్ ,మరియు దళిత నాయకులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ రాజ్యాంగ దినాన్ని పాటించిన ఎల్ఐసి

### – రాజ్యాంగ విలువలకు ప్రతీక ఎల్ఐసి
### – సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగం కేవలం ఒక లీగల్ డాక్యుమెంట్ మాత్రం కాదు, అది భారతదేశానికి మార్గదర్శి, భారతీయుల ఆకాంక్షలకు దర్పణం లాంటిదని ఎల్ఐసి కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. ఎల్ఐసి కేంద్ర కార్యాలయం నుండి ఈరోజు దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఎల్ఐసి సిబ్బంది చేత లిఎల్ఐసి చైర్ పర్సన్ సిద్ధార్థ మహంతిలి రాజ్యాంగ పీఠిక చదివించారు. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న తర్వాత కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ గిరిధర్ మాట్లాడుతూ నేటికి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో పనిచేసిన రాజ్యాంగ పరిషత్ – భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 73 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. రాజ్యాంగం ప్రవచించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లాంటి విలువలకు ప్రతీకలుగా ఎల్ఐసి లాంటి ప్రజాభిమానం చూరగొన్న ప్రభుత్వ రంగ సంస్థలు దేశంలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన భారత రాజ్యాంగం మార్గదర్శనంలో దేశం మరింత ప్రగతి సాధిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# బత్యాలఆధ్వర్యంలో రాజంపేటలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాజ్యాంగం అవహాస్యం పాలవుతోందని, ముఖ్యంగా బీసీలపై ముప్పేట దాడి జరుగుతోందని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజ కవర్గ ఇంచార్జ్ బత్యాలచంగల్ రాయుడు ఆవేదన వ్యక్తంచేశారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘణ నివాళు లర్పించారు.అనంతరం రాజంపేట పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బత్యాల గారు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో 74 మంది బలహీన వర్గాల వారు హత్యకు గురయ్యారని ఆరోపించారు.లి తెలుగు దేశం పార్టీలోని 5 వేల మంది బడుగు బలహీన వర్గాలపై అక్రమ కేసులు బనాయించి వేధించారని, రాజ్యాంగం ప్రకారం నోటీసులు ఇచ్చి అరెస్టు చేయాల్సి ఉండగా జగన్ రెడ్డి రాజ్యాంగ ధిక్కరణతో ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే గోడ దూకి పోలీసులతో అచ్చన్నా యుడును అరెస్టు చేశారని తెలిపారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు, యన మల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, కళా వెంక˜ట్రావు వంటి వారిపై అక్రమ కేసులతో వేధింపులకు గురి చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలపై కిరాతక, పైశాచిక చర్యలతో వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని నిరోధిస్తూ పూర్తిగా అనచివేశారని తెలిపారు.లిగత టిడిపి ప్రభుత్వంలో అందిస్తున్న 30 రకాల చేతివృత్తుల వారికి సామాగ్రి నిలుపుదల చేశారని, రూ. 76 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి బలహీన వర్గాలకు ఒట్టి చేయి చూపించారని ఆరోపించారు. నవరత్నాల అమలు కోసం అన్ని వర్గాల సంక్షేమ నిధులను దారిమ ళ్లిస్తున్నారని అన్నారు., రూ.11 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్ని వర్గాల వారి సబ్ ప్లాన్ నిధులు పునరుద్ధరణ గావించి వారి అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటు అందించడం జరుగుతుందని వివరించారు. అనంతరం బడుగు బలహీన వర్గాల ప్రజలపై జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచకాలు, అన్యాయాలకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైసీపీ పాలలో బీసీలకు రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాల గురించి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధా కర్, బీసీ సెల్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇడిమడకల కుమార్ తీవ్రంగా మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జీలు అద్దేపల్లి ప్రతాప్ రాజు, కొల్లి రెడ్డయ్య నాయుడు, పసుపులేటి దుర్గాప్రవీణ్, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర ఆచారి, మనుబోలు వెంకటేశ్వర్లు, ముమ్మడి చిన్నయ్య, టి యన్ యస్ యఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, బూత్ కన్వీనర్లు అంజిబాబు ఆచారి, యస్ కె కరీం, చేరి బాలాజీ, జడ శివకుమార్, మల్లెం నరేష్ రాయల్, మహిళా కార్యదర్శిలు లక్ష్మీ దేవమ్మ, మైనార్టీ సెల్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మండెం కరిముల్ల, తెలుగు యువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనుమలగుండం విజయకుమార్, ఐటిడిపి మేడ మునిబాల, సునీల్ శెట్టి, చంగయ్య నాయుడు, నాజీర్, సింగనమల నాగార్జున, తోట ప్రసాద్, అనుగోలు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరుగుతున్న మహాధర్నాను జయప్రదం చేయండి

కార్మిక చట్టాలను పరిరక్షించాలి, రైతుల నల్ల చట్టాలను రద్దు చేయాలి, ప్రభుత్వ రంగాలను పరిరక్షించాలి




**మైదుకూరు మేజర్న్యూస్ :** కార్మిక చట్టాలను పరిరక్షించాలని, రైతుల నల్ల చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాలను పరిరక్షించాలని ఈనెల 27 28వ తారీకులలో విజయవాడ నందు జరుగుతున్న మహాధర్నాను జయప్రదం చేయండి దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మహాధర్నా కార్యక్రమంలో భాగంగా ఈనెల 27, 28వ తారీకుల్లో విజయవాడ నగరం లోని జింఖానా గ్రౌండ్స్ దగ్గర జాతీయ కార్మిక సంఘాల ఐక్యవేదిక మరియు రైతు సంఘాల సమ న్వయ వేదికల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమం జరుగుతా ఉంది. ఈ మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక, రైతు సం ఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. భాస్కర్, ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటీ యూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గంగారపు చెన్నమ్మ లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ధరలు పెంచుతూ దేశప్రజలపై దండయాత్ర చేస్తూ కార్మికులకు రక్షణగా ఉండే కార్మికచట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చి మరింత పేదరికంలోకి కార్మికవర్గాన్ని నెడుతుందని, ప్రజల మధ్య హిందు, ముస్లిం పేరుతో దేశప్రజలను విభజిస్తూ,దొడ్డిదారిన బడా కార్పొరేట్ యజమానులకు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంనీలకు అమ్ముతూ అంబానీ, ఆదాని ఆస్తులను పెంచే పనిలో ఉందని వారు అన్నారు. నాలుగు కోడ్ లుగా చేసిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ పరిరక్షణకు స్వామినాథన్ కమిషన్ రిపోర్టును వెంటనే అమలు చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిలుంగారి పెద్ద పుల్లయ్య, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ మెంబర్ గోసెట్టి రామ్మూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.పిరయ్య, అంగన్వాడి నాయకురాల్లు ఎస్. అన్నపూర్ణ, డి. కృష్ణవేణి ఆటో యూనియన్ నాయకులు ఎస్. ఖాదర్ బాషా, రవి, మహమ్మద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి విలేకరి వైకుంఠం లక్ష్మణ్ మృతి అత్యంత బాధాకరం

పాత్రికేయ వృత్తికే వన్నెతెచ్చిన మహొన్నతడు – లక్ష్మణ్ మృతికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచిన రెడ్యం సోదరులు



**మైదుకూరు మేజర్న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరుకు చెందిన దువ్వూరు మండలం ఆంధ్రజ్యోతి విలేఖరి, పాత్రికేయ వృత్తికే వన్నెతెచ్చిన మహొన్నతుడు వైకుంఠం లక్ష్మణ్ (38సం) మృతి అత్యంత బాధాకరమని తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు విండో మాజీ అధ్యక్షులు తుమ్మల మస్తాన్ రెడ్డి లు పాల్గొని తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. బ్రెయిన్ స్ట్రోక్ తో ప్రొద్దుటూరు ప్రైవేట్ ఆసుపత్రి లో మృతి చెందిన వైకుంఠ లక్ష్మణ్ మృతదేహం దువ్వూరు లోని వారి స్వగృహానికి ఆదివారం ఉదయం చేరుకుంది. వైకుంఠ లక్ష్మణ్ మృతదేహంపై రెడ్యం సోదరులు పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. లక్ష్మణ్ నా సోదరుడు లాంటి వ్యక్తి అని, ఈయన మరణాన్ని తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఎప్పుడు ఎక్కడ కనిపించినా ఆప్యాయతగా "అన్నా" అంటూ పలకరించే వారిని, నా యోగక్షేమాలు అడిగి తెలుసుకునే సోదరుడు మరణం నన్ను కలిచి వేసిందని రెడ్యం కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న లక్ష్మణ్ అతి చిన్న వయసులో మరణించాడన్న వార్త నన్ను దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురి చేసిందని ఇవి చెప్పటానికి మాటలు చాలటం లేదని ఆందోళన వ్యక్తపరిచారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మనో నిబ్బరాన్ని, ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు. ఈ సందర్భంగా వీరి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని రెడ్యం గుర్తుకు తెచ్చుకొని విలపించారు.



# ఆటో ఢీకొని అక్క తమ్ముడికి గాయాలు...



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి, నిమ్మనపల్లి మండలాలల్లో ఆదివారం వేర్వేరు రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు వారిలో ఐచర్ లారీ ఆటోను ఢీకొని దంపతులు తీవ్రంగా గాయపడ్డారు ఘటనకు సంబంధించి.. మదనపల్లి మండలం, చిప్పిలికి చెందిన దంపతులు చంద్రశేఖర్, (34), నాగవేణి(28) సొంత పని మీద వారి సొంత ఆటోలో మదనపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యలోని బెంగళూరు రోడ్డు టీచర్స్ కాలనీ వద్దకు రాగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఆటోను ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో ఆటో బోల్తా పడింది. ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. 108లో ఆసుపత్రికి తరలించారు.అలాగే మరో ఘటన నిమ్మనపల్లె మండలంలోని వెంగలవారి పల్లెకు చెందిన సుజాత(26), గోపికృష్ణ(19) బైకుపై సొంత పని మీద నిమ్మనపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యలో అగ్రహారం తరిగొండళ్లపల్లి వద్ద బైకును ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా ఎన్.సి.సి దినోత్సవం



**కురబలకోట,మేజర్న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఉదయం 75వ ఎన్.సీ.సీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.కమల్ బాషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నవంబరు చివరి ఆదివారం ఎన్సీసీ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.1948 జూన్ 15న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ చట్టం ద్వారా ఈ దినోత్సవం ఏర్పడిందన్నారు.ఐక్యతతో,క్రమశిక్షణతో అందరు కట్టుబడి ఉండాలని,స్నేహభావంతో ముందుకు సాగాలన్నారు.ప్రతి క్యాడెట్ సేవా దృక్పథం కలిగి ఉండాలని దేశానికి సమస్య వచ్చినప్పుడు ఓ సైనికుడిలా ఉండాలని ఆయన అన్నారు.ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎన్సీసీ ఎంతోఉపయోగపడుతుందన్నారు.అత్యవసరసమయాలలోసేవలు అందించేందుకుఎన్సీసీక్యాడెట్సిద్ధంగాఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్,ఎన్సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా

**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు మండలం పప్పనపల్లె పంచాయతీ లోని ఓబులాపురం గ్రామం నందు మైదుకూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జి, మరియు తిరుమల, తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.భవిష్యతుకు గ్యారంటీ కార్యక్రమంలోభాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తెదేపా మినీ మేనిఫెస్టో నందు గల పథకాలు ప్రజలకు వివరించటం జరిగినది.



# మదనపల్లిలో గ్యాస్ ఆటో చోరీ..

**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్ :** మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లిలోగ్యాస్సిలిండర్లనుడెలివరీచేయడానికిఉపయోగించేఆటోను గురుతెలియనివ్యక్తులుశనివారందొంగలించారు.సిలిండర్డోర్ డెలివరీ ఇవ్వడానికివెళ్లడంతోదొంగలుఆటోనుచోరీచేశారు.వెంటనేగ్యాస్ ఏజెన్సీ మేనేజర్లక్ష్మీనారాయణఆటోచోరీపైఒకటోపట్టణపోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 74 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 74 సంవత్సరాల క్రితం భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని, మేధో మధనం చేసి, నైతిక విలువలు కలిగి, ధర్మబద్ధమైన, నీతి బద్దమైన జీవన విధానాలను మార్గదర్శకాలుగా అవలంబించి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అనేక దేశాలను పర్యటించి అక్కడి విధివిధానాలతో భారతదేశంలో ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని, హక్కులను రూపొందించి ప్రజలు బాధ్యత నిర్వర్తించేలా రాజ్యాంగబద్ధమైన అంశాలను దేశానికి అందించారని, అట్టి మహానుభావునికి నివాళులర్పిస్తున్నట్లు తాను ఘనంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు,కౌన్సిలర్స్ కమల్ భాష, సత్యం, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోన మల్లేశ్వర స్వామి సన్నిధిలో కోటి దీపోత్సవం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పార్లపల్లి గ్రామ సమీపాన వెలిసిన శ్రీ శ్రీశ్రీ కోన మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు రద్దీ కిక్కిరిసి పోయారు శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరదృతువు కార్తీక మాసం శుక్లపక్షం లో భాగంగా సోమవారం కార్తీక పున్నమి సందర్భంగా వేకువ జామినే భక్తులు స్వామివారి సన్నిధిలో వెలసియున్న కోనేటిలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని అక్కడ వెలసి ఉన్న శ్రీ కోన మల్లేశ్వర స్వామికి కయా కర్పూరాలతో అర్చనలు చేసి అభిషేకాలు చేసి కోటి దీపోత్సవం లో భక్తులు పాల్గొంటారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఇలా చేయడం వల్ల ఆ భక్తుల కుటుంబాలు ఆయురారోగ్యాలతో పాడి పంటలతో వెలసిల్లుతాయని అక్కడ వారి నమ్మకం.

## శివాలయాల్లో కార్తీక పౌర్ణమి శోభ



**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని శివాల యాలల్లోకార్తీక పౌర్ణమి శోభా వెల్లి విరిసింది. ఆదివారం సాయంత్రం కార్తీక పౌర్ణమి పుర స్కరిం చుకుని శివాల యాలు ఆధ్యాత్మిక కాంతు లను వెద జల్లాయి. మం డలంలోని శివాలయాల వద్ద భక్తులు పారవశ్యంతోశివ నామ స్మరణ చేసి కార్తీక దీపాలను వెలిగించారు. మండలంలోని శివా లపల్లి వద్ద ఉన్న కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఆలయ ఛైర్మన్ జి.శివారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.కార్తీక పౌర్ణమి రోజున కాశీ విశ్వనాధుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. మండలంలోఅన్నిశివాలయాలలోకార్తీకపౌర్ణమిసందడినెలకొంది. ఆదివారం ఉదయంనుంచిదేవాలయాల్లోభక్తుల రద్దీ నెలకొంది.ఆయా శివాలయాల కమిటీ సభ్యులు భక్తుల కొరకు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాటు చేశారు.



## శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలతో పాటు , గంగమ్మ దేవత ఆలయం, నామాల గుట్టపై వేలసిన ఏడుకొండల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మర్రిచెట్టు శ్రీ లక్ష్మీనరసిం హస్వామి ఆలయం, విశ్వ భారతి స్కూల్ సమీపంలోని శివాలయంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి ఓం నమశ్శి వాయ, హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో మారుమోగాయి.విశ్వ భారతి స్కూల్ సమీపంలోని శివాలయంలో అర్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమంలో మహిళలు పాల్గొని కోటి దీపాలను వెలిగించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రత్యేకముగా ప్రతి ఏడాది లాగా కాకుండా ఈ ఏడాది శివాలయం కు వచ్చిన భక్తులందరికీ కూడా ఉచితంగా ఒత్తులను, దీపాలను అందించి కోటి దీపారాధన కార్యక్రమంలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం మహిళా భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.భక్తులకుదాతలసహకారంతోప్రసాదాలనుఅందజేశారు. అనంతపురం గంగమ్మదేవతఆలయంలోచుట్టుపక్కప్రాంతాలవారితో పాటు ఇతర ప్రాంతాల నుండిమహిళలుపెద్దసంఖ్యలోపాల్గొని కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు.

## రాజ్యాంగాన్ని గౌరవించండి...




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** మన దేశ విభిన్న సంస్కృ తులను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన రాజ్యాంగాన్ని గౌర వించాలని కరస్పాండెంట్ ఎల్. తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినో త్సవం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో ఎన్. ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో రాజ్యాంగ దినోత్సవంపై సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి, ఇంచార్జి ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్ర బాబు సీఎం కావాలంటూ కసుమూరులో ప్రత్యేక ప్రార్ధనలు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావాలని తెలుగు యువత కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు జహంగీర్ భాష ఆదివారం కసుమూరు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఈ సందర్భంగా జహంగీర్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలోని అరాచక వైసిపి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ లో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డాడని అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్ లో ఉంచడం జరిగిందని అయితే ఎలా సుదీర్ఘ రాజకీయ జీవితం లో 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన ఆయనపై అవినీతి మచ్చ



లేదని వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా ఆయనపై అవినీతి ముద్ర వేసేందుకు శతవిధాల ప్రయత్నం చేసి ఆయనపై అనవ సరంగా కేసు పెట్టారన్నారు ఆ సమయంలో న్యాయం గెల వాలనిచంద్రబాబు బయటికి రావా లని కోరుకుంటూ కస్మూర్ మస్తాన్ వల్లి స్వామికి ముక్కుకోవడం జరిగిందని బెయిల్ పై విడుదల అయి వచ్చిన తర్వాత తర్వాత ఆదివారం నాడు కసుమూరు కు వెళ్లి ముక్కు తీర్చుకోవడం జరిగిందని తెలిపారు అలాగే ఆయన మరోసారి 2024 ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని బద్వేల్ నియోజకవర్గంలో ఎక్స్ ఎమ్మెల్యే విజయమ్మ మేడం రితీష్ రెడ్డి గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అఖండమైన మెజార్టీతో గెలవాలని మస్తాన్వలి బాబాకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో, కంభం శివానందరెడ్డి, ముస్తఫా ,రఫీ. సత్తార్. రఫీ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలకు అతీతంగా డాక్టర్ ఇండ్లకు గుర్తింపు

### నీతి,నిజాయితీ నిబద్ధతతో వైద్యం చేయడం డాక్టరు ఇండ్ల కే సాధ్యం - డాక్టర్ ఇండ్లను ఘనంగా సన్మానించిన రెడ్యం, తుమ్మల

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రతిభ గల వ్యక్తులకు ఏ ప్రభుత్వంలోనైనా అవార్డులు తానంతట అవే వస్తాయని అందుకు ప్రత్యక్ష నిదర్శనం ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అని తెదేపా రాష్ట్ర మాజీ కార్యా నిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి,తెదేపా జిల్లాఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి, దువ్వూరు సింగిల్ విండో మాజీ అధ్య క్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి లు కొనియాడారు. గుడిపాడు వాసి ప్రస్తుతం విజయవాడలో నివాసం ఉంటున్న మా సమీప బంధువు ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి కి వైఎస్ఆర్ లైఫ్ టైం అవార్డు రావడం, డాక్టర్ ఇండ్ల శ్రీ రామాలయంలో నిర్మించిన భోజనశాలకు భారీ



విరాళం ఇవ్వడంతో గుడిపాడు గ్రామస్తులు డాక్టర్ ఇండ్లకు సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రెడ్యం, తుమ్మల ను నిర్వాహకులు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్యం, తుమ్మల లు డాక్టర్ ఇండ్లకుశాలువాకప్పిపూలమాలవేసి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లా డుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో వైద్యం చేయడంతో నే డాక్టర్ఇండ్లరాష్ట్రంలోనే ప్రముఖ వైద్యుడిగా రాణిస్తున్నారనిఆయనపేర్కొన్నారు 2002 లో తెదేపా ప్రభుత్వంలో డాక్టర్ ఇండ్లకు ఉగాది విశిష్ట పురస్కారం ఇవ్వడంతో పాటు 2018లో ఏపీ స్టేట్ మెంటల్ హెల్త్ ఆధారిటి సభ్యుడిగా నియమించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిభ ను అందరికంటే ముందుగా గుర్తించారని ఆయన వివరించారు. వైయ స్సార్ లైఫ్ టైం అవార్డుతో పాటు విశాఖపట్నం కు చెందిన లోక్ నాయక్ ఫౌండేషన్ కూడా డాక్టర్ ఇండ్లకు అవార్డు ప్రకటించిందని, అవార్డు ఎన్టీఆర్ వర్ధంతి రోజు జనవరి 18 ఇండ్లకు ఇస్తారని తెలిపారు. ఇండ్ల మా సమీ పందువు అయినందుకు మేము గర్విస్తున్నామని రెడ్యం, తుమ్మల హర్షం వ్యక్తం చేశారు.

## డాక్టర్ రామసుబ్బారెడ్డిని ఏపీ రెడ్డి సంఘం ఘనంగా సత్కారం

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** డాక్టర్ వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగాసన్మానించారు.ఆదివారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో రామాలయం కమిటీ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు.సమావేశానంతరండాక్టర్ఇండ్ల రామసుబ్బారెడ్డిని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైయస్సార్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రెడ్డి సంఘంరైతువిభాగంరాష్ట్రఉపాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి సంఘం కమిటీసభ్యులు పోలక సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి చిన్న అంకిరెడ్డి, తుమ్మల నారా యణరెడ్డి,బొమ్ములక్ష్మీపుల్లారెడ్డి, గోపిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారుపల్లె లక్ష్మీనారా యణరెడ్డి,తదితరులుకలిసిఘనంగాసన్మానించారు.తనసుసన్మానిం చినందుకు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి రెడ్డి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కన్నుల పండువగా జ్వాలాతోరణం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రొద్దుటూరు శైవాలయాలలో జ్వాలాతోరణం మహోత్సవాన్ని నిర్వహించారు. అగస్త్యేశ్వరాలయంలో పట్టణ నడిబొడ్డున అగస్త్యే మహామునిచే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వరాలయంలో మూలవిరాట్టులైన అగస్త్యేశ్వరునికి, రాజరాజేశ్వరీ దేవికి ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేషంగా పుష్పాలంకరణ, పూజలు, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, అలంకరణ, అర్చన హారతులు నిర్వహించి, సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు.ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో...పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైనశ్రీ రాజరాజేశ్వరి సమేతశ్రీముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానము మరియు శ్రీ కాశి అన్నపూర్ణాదేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయము మూల విరాట్ కు విశేషంగా అభిషేకాలు హారాలు, మధ్యాహ్నం బ్రాహ్మణ సమారాధన మరియు దేవస్థానము చేసిన భక్తులకు అన్న ప్రసాదం, సాయంత్రం 6 గంటలకు శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో జ్వాలా తోరణం రాత్రి 8 గంటలకు శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి జ్వాలా తోరణం నిర్వహించారు. సాయంత్రము మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించి కుంకుమార్చన పాల్గొన్నారు. ఈరోజు శ్రీ వీరభద్ర స్వామి ప్రత్యేక అలంకరణలో స్వామివారు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటల నుండి మంగళ వాయిద్యాలు నడుమున గ్రామోత్సవము వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్‌పల్లెటి శంకర్ రెడ్డి, కార్యనిర్వహణా అధికారి బివి నర్సయ్య, ధర్మకర్తల మండల సభ్యులు మరియు రామేశ్వరం గ్రామ పెద్దలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామి ఆలయంలో..పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయ సముదాయంలోని శ్రీ పంచాయతన కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేషంగా పుష్పాలంకరణ, పూజలు, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, అలంకరణ, అర్చన హారతులు నిర్వహించి, సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు.



# శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యన్‌సిసి డే సంబరాలు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎన్సిసి డే సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరినారాయణ ఎన్సిసి పథకాన్ని ఆవిష్కరించారు. ఎన్సిసి ద్వారా మా కళాశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వారి యొక్క ఉద్యోగ భవిష్యత్తుకు మంచి అవకాశాన్ని అందించామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి క్యాడెట్స్ ఎన్సిసి పైరేట్స్, డ్రిల్ మరియు విన్యాసాలను ప్రదర్శించారు. ఈ కళాశాల లో ఉన్న అధ్యాపక బృందం ఎన్సిసి డే సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎన్సిసి అనగా యూనిటీ అండ్ డిసిప్లిన్ విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ముస్తఫా, శ్రీకాంత్ రెడ్డి, గౌరీ శంకర్, దావీద్, శివ, సలీం మరియు అధ్యాపక బృందం ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఎన్సిసి డే సంబరాలను విజయవంతం చేశారు.

# అఖండ దీపంతో వెలుగొందిన పుష్పగిరిక్షేత్రం

ఘనంగా పంచ నదీహారతి – ప్రత్యేక పూజలు చేసిన శ్రీ విరజానంద స్వామి – జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు..

**వల్లూరు మేజర్ న్యూస్:** రెండవ దక్షిణ కాశీగా వెలుగుందిన పుష్పగిరి పుణ్యక్షేత్రం ఆదివారం రాత్రి కార్తిక పౌర్ణమి సందర్భంగా జిల్లా నలు మూలల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది కార్తీక దీపాలతో ఆలయం శోభాయమానంగా వెలుగుతోంది అధిక సంఖ్యలో మహిళా భక్తులు కార్తీక పౌర్ణమి ఉత్సవంలో పాల్గొని ప్రమిదలు వెలిగించారు, ఆలయం కొండపై అఖండ జ్యోతిని బ్రహ్మగారి మఠం అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి చేతుల మీదుగా వెలిగించారు, ఈ కార్యక్రమాలన్నీ గిరి ప్రదక్షణ వ్యవస్థాపకుడు ప్రముఖ న్యాయవాది సట్టి భారవి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు, నదిలో కూడా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి సంతానమల్లేశ్వర స్వామి ఆశీస్సులకు పాత్రులయ్యారు, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, పుష్పగిరి క్షేత్రం పెన్నానదిఒడ్డున కార్తీక దీపోత్సవం గంగా హారతిని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఆశ రేఖ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాగవేణి అన్నారు, కడప నుంచి పుష్పగిరి పుణ్యక్షేత్రానికి భక్తుల కోసం మూడు ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు, అలాగే కళాకారుడు కళ్యాణ్ బృందం పుష్పగిరి ఆలయం నందు వేసిన శివుని రంగుల బొమ్మలు ఆకట్టుకున్నాయి..







# అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** భారతరాజ్యాంగంను దేశానికి అంకితం ఇచ్చిన రోజు నవంబర్ 26.1949. రాజ్యాంగం అమలు లోకి వచ్చినప్పటి నుండి. దేశప్రజలు.అంబేద్కర్‌నికీర్తిస్తున్నారురాజ్యాంగం అ మల్లోకి వచ్చి74సంవత్సరాలు ఐన. సందర్బంగా. ప్రొద్దటూరు లో మైదుకూరు రోడ్డు లో వున్న. అంబేద్కర్ విగ్రహం నకు ఏపీ దళిత సమాఖ్య. సభ్యులు. పూలమాల వేసి నివాళిఅర్పించినారు.ఈసందర్బంగా. ఏపీ. దళిత సమాఖ్య. జిల్లా అధ్యక్షులు. కొత్తపల్లె ఎల్లయ్య మాదిగ. మాట్లాడు తు ఇప్పుడున్న రాజ్యాంగం ను వ్యతిరేకిస్తున్న మనువాదులు సనాతన దర్మం పేరుతో రకరకాలుగ మాట్లాడుతూ రాజ్యాంగం ను మా ర్చు టకు సకల ప్రయత్నం లు. చేస్తున్నారు.ఆ ప్రయత్నం మా నుకుంటే మంచిది అన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీదళిత సమాఖ్య. జిల్లా కార్యవర్గ సభ్యులు. వీరా. మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఆంధ్ర జ్యోతి విలేకరి లక్ష్మణ్ మృతికి

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి –టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్



మృతి చెందిన లక్ష్మణ్ ఫైల్ ఫోటో

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలానికి చెందిన ఆంధ్ర జ్యోతి దిన పత్రిక విలేకరు వైకుంఠం లక్ష్మణ్ నాయుడు బ్రెయిన్ స్ట్రోక్ వల్ల ఆకస్మాత్తుగా మరణించారు . పొద్దుటూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. విషయం తెలుసుకొని వెంటనే శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి లక్ష్మణ్ నాయుడు ఇంటి వద్దకు వెళ్లి మృతదేహంపై వద్ద పూలమాల వేసిన నివాళులర్పించారు . మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ పుట్ట సుధాకర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వేర్వేరుగా వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దువ్వూరు మండలంలోని వైయస్సార్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లక్ష్మణ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్నతనంలోనే అతను మృతి చెందడంతో కుటుంబ సభ్యులు అల్లాడు పోయారు. వైకుంఠం లక్ష్మణ్ నాయుడు కు 38 సంవత్సరాలు, భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మైదుకూరు నియోజకవర్గం లోని పత్రికా విలేకరులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# ఆర్ ఎస్ యు 9వ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ : డాక్టర్ ఓబుల్ రెడ్డి

**కడప మేజర్ న్యూస్ :** జనవరి 7.8 తేదీలలో కడప నగరం వైయస్సార్ ఆడిటోరియంలో జరుగుతున్న రెవల్యూషనరీ విద్యార్థి సంఘం( ఆర్ ఎస్ యు )ఆంధ్రప్రదేశ్ 9వ రాష్ట్ర మహాసభల లోగోను ఆదివారం కడప నగరం స్థానిక జాప్ ఆఫీసులో డాక్టర్ ఓబుల్ రెడ్డ ఆర్ ఎస్ యు అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి లోగో విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితో పాటు విద్యరంగ సమస్యల పరిష్కారం ఉద్యమించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన నిధులను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయడం సరి కాదని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మటం లేక ప్రైవేటీకరణ చేయడం అనేది సహజంగా మారినదని దీనివలన భవిష్యత్తు తరాలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని తెలిపారు. ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ కడప నగరంలో జనవరి 7.8 తేదీలలో జరుగుతున్న ఆర్ ఎస్ యు రాష్ట్ర మహాసభలు ఘనంగా జరుగుతున్నాయని. 250 మంది ప్రతినిధులు రెండు రోజులపాటు జరుగుతున్న ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలలో అన్ని జిల్లాల ప్రతినిధులు జిల్లాల వారీగా అనేక అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, కేంద్రంలో ఉన్న పరిస్థితులతో పాటు విద్యా రంగానికి జరుగుతున్న అన్యాయం,, నిరుద్యోగ యువతకు జరుగుతున్న అన్యాయ%శీ% తో విభజన చట్టం హామీలు విశాఖ ప్రైవేటీకరణ పై పాటు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఆర్ ఎస్ యు అన్ని జిల్లాల నాయకత్వంతో. విద్యావత్తులు మేధావులు పాల్గొంటారని తెలిపారు..ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు క్రిష్ణ రెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, సత్య సాయి జిల్లా అధ్యక్షులు చరణ్అనంతపురం జిల్లా అధ్యక్షులు బిమేష్ గుంటూరు జిల్లా అధ్యక్షులు రాజు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు కడప జిల్లా ఉపాధ్యక్షులు చెన్నకేశవరెడ్డికడపనగరఅధ్యక్షులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు

